ప్రజాశక్తి

సోమవారం 1 జులై 2024 | 8 పేజీలు


తిరుపతి

చిత్తూరు

జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు

వైద్యో నారాయణో హరి: అన్న సూక్తిని నిజం చేస్తూ,
ప్రాణాలు కాపాడేందుకు, ప్రజల ముఖాల్లో చిరునవ్వులు నింపేదుకు అవిశ్రాంతంగా
శ్రమిస్తున్న ఆరోగ్య సంరక్షకులకు వందనం..

తిరుగులేని నిబద్ధత మరియు
సేవలతో ప్రపంచాన్ని ఆరోగ్యం వైపు
పురోగమింపజేస్తున్న వైద్యులందరికీ



జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు

డా. గుడారు జగదీష్

ఎం.ఎస్., ఎం.సి.హెచ్ (ఆర్థో)

Ex- డైరెక్టర్ - బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్, TTD, తిరుపతి,
అకాడమిక్ డైరెక్టర్ - ఆస్టర్ రమేష్ గ్రూప్ హాస్పిటల్స్,
సీనియర్ కన్సల్టెంట్ - డి.వి.సి. ట్రస్ట్ హాస్పిటల్, వడ్లమూడి,
చీఫ్ కన్సల్టెంట్ - శ్రీ మారుతి హాస్పిటల్, తిరుపతి,
లీడ్ కన్సల్టెంట్ - గ్రీన్‌మెడ్ ఆర్థోపెడిక్ సెంటర్, హైదరాబాద్.

పేదలకు వరం పెద్దాస్పత్రి

- కార్పొరేట్ స్థాయిలో వసతులు
- జనరల్, లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు
- అందుబాటులోకి జనరల్ స్కానింగ్
- ఉచిత డయాలిసిస్, ఆరోగ్యశ్రీ సేవలు
- త్వరలో 150 పడకల సామర్థ్యం
- ఏ-గ్రేడ్ కు చేరిన సేవల నాణ్యత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల పేద ప్రజానీకానికి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి దిక్కూ మొక్కుగా మారుతోంది. దినదినాభివృద్ధి చెందుతూ మెరుగైన వైద్యం అందిస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా రోగులకు ఉన్నత వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పిస్తోంది. మొదట వంద పడకలతో ప్రారంభమైన ఆసుపత్రి సేవలు త్వరలో 150 పడకలకు చేరుకోనున్నాయి. ఆ మేరకు ఆసుప త్రిలో అభివృద్ధి విస్తరణ పనులు వేగం పుంజుకున్నాయి. దాదాపు 90 శాతం మేర పూర్తి కావచ్చాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి నేతృత్వంలో ఆసుపత్రికవసరమైన మౌళిక వసతులు సమకూర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. అదేవిధంగా ఏరియా ఆసుపత్రికి అనుబంధంగా ఇప్పటికే ఉచిత డయాలసిస్ కేంద్రం, అధునాతన వైద్య పరికరాలు, సీసీ కెమేరాలతో నిఘా వంటి ఏర్పాట్లు ఆసుపత్రి అభి వృద్ధిని సూచిస్తున్నాయి. ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన సేవల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ-గ్రేడ్ గుర్తింపును తెచ్చుకుంది. ఇటీవల ఆసుపత్రికి పూర్తిస్థాయిలో ఓ రేడియాలజిస్టును ఏర్పాటు చేయడంతో అన్ని రకాల జనరల్ స్కానింగ్లు పైసా ఖర్చు లేకుండా జరిగిపోతుండటం గమనార్హం. మాజీ మంత్రి బొజ్జల గో పాలకృష్ణారెడ్డి మానసపుత్రికగా 1996 జూలై 7వ తేదీన పురుడుపోసుకున్న ఏరియా ఆసుపత్రి ఈ జూలై 7 నాటికి 28 వసంతాలు పూర్తి చేసుకోనుంది. ఇప్పటికే సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్న పేదల ఆసుపత్రి పెద్దాస్పత్రి గురించి డాక్టర్స్ డే సందర్భంగా కొన్ని విశేషాలు..

1996లో అంకురార్పణ

తూర్పు మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, సత్యవేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం మండలాలతో పాటు అప్పటి నెల్లూరు జిల్లా పరిధిలోని పెళ్లకూరు, నాయుడుపేట, సూళ్లూర పేట తదితర మండలాలు, గ్రామాల పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న గొప్ప ఆశయంతో ఆనాటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యలనాడు చెరువులో 1996 జూలై 7వ తేదీ 100 పడకల ఆసుపత్రి నిర్మాణంకు శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. 3 కోట్లా 87 లక్షల 70 నిధులతో వందపడకల ఆసుపత్రిని నిర్మించారు. అప్పట్లో మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేశారు. ప్రస్తుతం బొజ్జల కుమారుడు వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నా రు. 200 పడకల చేస్తానన్న ఆయన తండ్రి కలను సాకారం చేసేందుకు ప్రయత్నిస్తారో ..! లేదో..! చూడాలి మరి.

90 శాతం మేర విస్తరణ పనులు పూర్తి

రోగుల తాకిడి దృష్ట్యా పెద్దాస్పత్రి సామర్థ్యం పెంచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రూ.12 కోట్ల వ్యయంతో ఆసుపత్రి విస్తరీకరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 90. శాతం పనులు పూర్తయ్యాయి, 2వ అంతస్థులో అధునాతన సౌకర్యాలు కల్గిన మూడు ఆపరేషన్ థియేటర వాటికి అనుబంధంగా 4 పోస్ట్ సర్జరీ వార్డులు, ఒక అడ్మిన్ బ్లాక్, 6 ప్రత్యేక గదులను సిద్ధం చేసి వాడుకలోకి తీసుకొచ్చారు. అదేవిధంగా పాత గదులను తొలగించి వాటి స్థానంలో విశాలమైన ఫార్మసీ స్టాక్ పా యింట్ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో శిథిలావస్థలో ఉన్న ప్రత్యేక గదులను తొలగించి అధునాతన వసతులతో కూడిన ల్యాబ్లను నిర్మించారు. అదేవిధంగా పీడియాట్రిక్, లేబర్ వార్డులను ఆ ధునీకరించి ఐసీయూ సామర్థ్యం కల్పించారు. డయేరియా రోగులకు కోసం ప్రత్యేకంగా ఐడీఏహెచ్ వార్డును ఆధునీకరించారు. మూడో అంతస్థు పనులు కూడా పూర్తయితే త్వరలో 150 పడకల సామర్థ్యంతో ఆసుపత్రి రోగులకు సేవలందించనుంది.

వినియోగంలోకి అధునాతన పరికరాలు

ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు రక్త పరీక్షలు, స్కానింగ్, ఎక్స్రేల కోసం ప్రైవేటు ల్యాబులకు వెళ్లే ద ఎస్థితి లేకుండా ఆసుపత్రిలో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచారు. పూర్తి స్థాయిలో రక్త పరీక్షలు నిర్వహించే బ్లడ్ సెల్ కౌంటర్ మెసిన్ ను రూ.5 లక్షల వ్యయంతో కొనుగోలు చేశారు. అదేవిధం గా రూ.2 లక్షల వ్యయంతో బయోమెడికల్ అనలైజర్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు. అంతేక కుండా 150 ఎంఏ సామర్థ్యం కలిగిన అధునాతన ఎక్స్ రే యంత్రాన్ని కూడా అందుబాటులో ఉంచారు. అన్ని రకాల జనరల్ స్కానింగ్ ల కోసం మూడు స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓపీ వార్డు వద్ద అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాన్ని, లేబర్ వార్డు వద్ద, ఆపరేషన్ థియేటర్ వద్ద కూడా మరో రెండు స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి రోగులకు ఎప్పటికప్పుడు అత్యవసర స్కానింగ్లు తీసుకునే వెసులు బాటును తీసుకురావడం గమనార్హం. గర్భవతులకవసరమైన టిఫా స్కానింగ్ కోసం అవసరమైన హై రిసొల్యూషన్ సామర్థ్యం కలిగిన స్కానింగ్ మెషీన్ కోసం ప్రతిపాదనలు పంపారు. ఇవి కాకుండా అత్యవసర ఆక్సిజన్ సేవలం కోసం జనరల్, లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయడం గమనార్హం.

అన్నివేళలా వైద్యం

ఏరియా ఆసుపత్రిలో ఓపీ సమయంలోనే కాకుండా క్యాజువాలిటీ ద్వారా కూడా అత్యవసర వైద్యం అందుత ంది. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు గురైన వారు, ఎమ్మెల్సీ కేసులు, ప్రసవాలు, ఇతరత్రా అత్యవసర కేసు లను చూసేందుకు ఒక డాక్టర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు. ఆసుపత్రి స్థాపించిన 28 యేళ్లుగా ఆసుపత్రిలో పేద రోగులకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోంది. మొత్తం 90 మంది వైద్య, వైద్యేతర సిబ్బంది రోగులకు 24 గంటలు వైద్య సేవలందిస్తున్నారు. 17 మంది డాక్టర్లు(పీజీ డాక్టర్లతో కలిపి), ఒక రేడియాలజిస్టు, ఒక నర్సింగ్ సూపరింటెండెంట్, ఇద్దరు హెడ్ నర్సులు, 24 మంది స్టాఫ్ నర్సులు, ఇద్దరు ఎక్స్ రే టెక్నీషియన్స్, అనునిత్యం రోగులకు వైద్య సేవలు చేస్తున్నారు. అదేవిధం గా 17 మంది పారిశు ధ్యం విభాగంలో, 6 మంది సెక్యూరిటీ విభాగంలో, 7 మంది ఇతరత్రా పనుల విభా గంలో ఆసుపత్రికి నిరంతర సేవలందించడం విశేషం. అయితే ఇంతపెద్ద పెద్దాస్పత్రికి సీనియర్ పీడియాట్రీషియన్, మెడికల్ ఫిజీషియన్ పోస్టులు ఖాళీగా ఉండటం వేధిస్తున్న సమస్య. ప్రభుత్వం ఈ రెండు పోస్టు లను వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం చాలా ఉంది.

ఉచిత దయాలసిస్, ఆరోగ్యశ్రీ సేవలు

తూర్పు మండలాల పరిధిలోని కిడ్నీ రోగుల శ్రేయస్సుకోసం ఆసుపత్రికి అనుబంధంగా ఉచిత డయాలసిస్ సెంటర్ను ఏర్పాటు చేశారు. నెఫ్రోలసిస్ సంస్థ ఆధ్వర్యంలో మొత్తం 13 యంత్రాలతో కేంద్రం నడుస్తోం ది. నెలకు సుమారు 90 మంది కిడ్నీ వ్యాధి గ్రస్తులు సెషన్ల వారీగా డయాలసిస్ చికిత్స చేసుకుంటున్నారు. వీరికి కేంద్ర ప్రభుత్వం ఒక్కో రోగికి సెషన్కు రూ.930 చెల్లిస్తోంది. ఎన్ఆర్హెచ్ఎం నిధుల కింద కేంద్రం ఈ ఖర్చులను భరిస్తోంది. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పరిధిలో కూడా పలు రకాల ఆపరేషన్లను ఉచితంగా చేస్తుండటం గమనార్హం.

ప్రభుత్వ వైద్యమే ముద్దు

డాక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ ఆపరేషన్లతోపాటు, గర్భవతులకు ఉచితంగా స్కానింగ్ తీసుకునే వెసులుబాటు ఉంది. ఆస్పత్రికి వచ్చే పేదల కోసం మెరుగైన వైద్యం అందజేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించాం. త్వరలోనే అన్నీ సమకూరనున్నాయి.

జయభారతి సేవలు ఎనలేనివి : కలెక్టర్

ప్రజాశక్తి తిరుపతి టౌన్: సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సంస్థ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త జయ భారతి సేవలు ఎనలేనివి అని జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర కొనియాడారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల సంస్థ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త జయభారతి సేవలు ఎనలేవని తెలిపారు. పదవీ రమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి సాధారణం అన్నారు. సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సుదీర్ఘంగా 34 సంవత్సరాలు సేవలందించారని తెలిపారు. నేడు పదవీ విరమణ పొందుతున్న డిసిఓ వారి జీవితాన్ని ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా గడపాలని ఆ దేవుడు వారికి ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నానని తెలిపారు. డిసిఓ కుమారుడు మరియు ప్రస్తుత అన్నమయ్య జిల్లా కలెక్టర్ అయిన అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.. మా అమ్మ విజయవంతంగా తన పదవీ కాలాన్ని పూర్తిచేసుకుని ఈరోజు పదవీ విరమణ పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నేను ఈరోజు ఉన్నత స్థాయిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్గా ఉన్నానంటే దానికి మా అమ్మే కారణమని తెలిపారు. నేను చిన్నప్పుడు నుంచి పుట్టి పెరిగింది గురుకుల పాఠశాలలోనే అన్నారు. నాకు చదువు నేర్పించిన ఉపాధ్యాయులు ఇక్కడే ఉన్నారని, వారి సమక్షంలో ఈరోజు అమ్మ పదవీ విరమణ పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విజయం ఎలా పొందాలి, ఎలా సాధించాలి అనేది మా అమ్మని చూసే నేర్చుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల ప్రధాన ఉపాధ్యాయులు, బోధన బోధనేతర సిబ్బంది డిసిఓ సేవలను అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి, డక్కిలి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి, శ్రీదేవి ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. ముఖ్యంగా వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందుతాయి. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. రెండు, మూడు రోజులు జ్వరం ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలి. ముఖ్యంగా ప్రతిఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖ ప్రతి శుక్రవారం ఫ్రైడే పేరట పరిసరాల పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ప్రభావతి దేవి తెలిపారు.

ప్రజాశక్తి: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

డిఎం అండ్ హెచ్ఓ: ప్రతికూల వాతావరణం దృశ్యా మనిషికి వ్యాధులు లేని జీవితం సాధ్యపడాలంటే సురక్షితమైన నీరు, తాజా ఆహారంతోనే సాధ్యం. ప్రతికూల వాతావరణ మార్పు దృశ్యా, అధిక వర్షాలకు నీళ్లవిరేచనాలు, కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు, జిగత విరేచనాలు, పోలియో మొదలగు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కావున వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే, నీటిని కాచి వడగట్టి చల్లార్చిన నీటిని, క్లోరినేషన్తో శుద్ధి చేసిన నీటిని త్రాగాలి, తాజా ఆహారం భుజించాలని, ఈగలు వాలిన పదార్థాలు తినరాదని, తినే ప్రతిసారి సబ్బుతో చేతులు కడుక్కోవాలి.

ప్రజాశక్తి: సికిల్ సెల్ వ్యాధి అంటే ఏమిటి?

డిఎం అండ్ హెచ్ఓ: (మినిస్టర్ జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం ద్వారా 2047 నాటికి పూర్తిగా సికిల్ సెల్ వ్యాధిని నిర్మించాలని లక్ష్యం. సికిల్ సెల్ వ్యాధి అంటే వారసత్వంగా వచ్చే రక్తంలో ఎర్ర రక్తకణాల రుగ్మత. ఇది తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుంది. అంటువ్యాధి మాత్రం కాదు. సాధారణంగా రక్తంలో ఎర్ర రక్తకణాలు గుండ్రంగా ఉంటాయి, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల్లో ఎర్ర రక్తకణాలు కొంకి (అర్థ చంద్రకారంగా) ఆకారంలో ఉంటాయి. సికిల్ సెల్ అనీమియా వ్యాధి లక్షణాలు, రక్త కణాల సంఖ్య తగ్గడం (రక్తహీనత), కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు సికిల్ సెల్ నిర్ధారణ దగ్గర్లోని పిహెచ్సి నందు ఒక చుక్కరక్త పరీక్షతో వెను వెంటనే నిర్ధారణ జరుగుతుంది.

డాక్టర్ ప్రభావతి దేవి
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

ఎవరు పరీక్ష చేసుకోవాలి..

0–40 సంవత్సరాల వయసులో ఉన్న గిరిజనులందరూ పరీక్షించుకోవాలి.

సికిల్ సెల్ అనీమియా చికిత్స..

రోగనిర్ధారణ అయిన వారికి హైడ్రాక్సీ యూరియా అనే మాత్రలతో పాటు పోలిక్ ఆసిడ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుంది. అత్యవసరమైతే రక్తం ఎక్కించుకోవలసి వస్తుంది. రోగం స్థాయిని బట్టి ఎముక మజ్జ మార్చ మార్చబడుతుంది.

ప్రజాశక్తి: తాగునీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

ఇంటర్వ్యూ

డిఎం అండ్ హెచ్ఓ: సీజనల్ వ్యాధులైన కలుషిత నీటి ద్వారా వచ్చే డయేరియా అతిసార రాకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వాటర్ టెస్టింగ్ సిహెచ్ఓల ద్వారా ప్రతి వారం చేయించాలి. అలాగే ట్యాంకుల క్లోరినేషన్ జరగాలి. ఇంటింటికి క్లోరిన్ టాబ్లెట్స్ పంపినీ చేసి పాట్ క్లోరినేషన్ చేయించాలి. వర్షాకాలంలో నీటినిల్వ కారణంగా దోమకాటు ద్వారా వచ్చే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా ఎక్కువ అవుతున్న దృశ్య అధికారులు ముందస్తు జాగ్రత్తలతో లార్వాలను నాశనం చేసి, రసాయనాలు స్ప్రే చేయాలి.

ప్రజాశక్తి: రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం లక్ష్యం ఏమిటి?

డిఎం అండ్ హెచ్ఓ: రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కార్యక్రమంలో 0–18 సంవత్సరాల పిల్లలకు, హైస్కూల్, కాలేజీ విద్యార్థులకు వైద్యపరీక్షలను నిర్వహించి పుట్టుకతో వచ్చే లోపాలను, పోషకాహార పెరుగుదల లోపలను, జన్యుపరమైన లోపాలు వైకల్యాలు, వివిధ రకాల అంటూ వ్యాధులను గుర్తించి చికిత్స అందించుట ముఖ్య లక్ష్యం.

అనారోగ్యంతో వీఆర్‌వో మృతి

నారాయణ స్వామి (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి- బంగారుపాళెం: అనారోగ్యంతో వీఆర్‌వో మృతి చెందిన సంఘటన చిత్తూరు రూరల్‌లో చోటు చేసుకుంది. బంగారుపాళ్యం మండలం మొగిలి వెంకటగిరి రెవెన్యూ విఆర్‌వోగా పనిచేస్తున్న నారాయణ స్వామికి శుక్రవారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు వేలూరు సీఎంసికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని తహశీల్దారు సుభద్రమ్మ, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

8న మొగిలీశ్వర స్వామి భూముల కౌలు వేలం

ప్రజాశక్తి-బంగారుపాళెం: బంగారుపాళ్యం మండలం మొగిలీశ్వరస్వామి ఆలయ భూముల కౌలు వేలం పాట ఈ నెల 8వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి మునిరాజు, వంశపారంపర్య ధర్మకర్త విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల పాటు కౌలుకు సంబంధించి వేలం పాట నిర్వహిస్తారన్నారు. వేలం పాటదారులు రూ.3 వేలు ధరావత్తు సొమ్ము చెల్లించి పాల్గొనాలని కోరారు. 8వ తేదీ ఉదయం 9 గంటలకు వేలం పాట ప్రారంభమవు తుందని ఈ సందర్భంగా వారు వివరించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుండ్రం ఉన్నత పాఠశాలలో 2001- 2002 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. తరువాత ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇక్కడ చదువుకొని వృత్తి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఒకరికి ఒకరు సంబంధాలు లేకుండా ఉండవచ్చునని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి స్నేహ సంబంధాలు తిరిగి బలపడతాయన్నారు. తమ దగ్గర చదువుకున్న విద్యార్థులు ఇలా ఉన్నత స్థాయిలో ఉండడం చూస్తుంటే తమకు చాలా ఆనందంగా ఉందని, తాము నేర్పిన విద్యకు పరిపూర్ణత లభించిందన్నారు. తర్వాత విద్యార్థులు వాళ్ల గురువులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తూగుండ్రం జడ్పీ హైస్కూల్‌కు 20వేల రూపాయలు విలువ చేసే బీరువా అందించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానో ఉపాధ్యాయులు భక్తవత్సల రెడ్డి, ఉపాధ్యాయులు ,కృష్ణం పిళ్లై , సాంబశివరావు, కరుణాకరన్, రమేష్, జగదీష్, యుగంధర్, పద్మనాభం, నాథముని, సావిత్రి, పురుషోత్తంతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బావిలో దూకి తల్లీబిడ్డల ఆత్మహత్య

ప్రజాశక్తి- సోమల: బావిలో దూకి తల్లీబిడ్డలు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన సోమల మండలం పత్రపల్లెలో ఆదివారం చోటుచేసుకుంది. సోమల మండలం ఆవులపల్లె పంచాయతీ పత్రపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమార్తె రాణి (29) తన ఐదు సంవత్సరాల కుమార్తె, రెండు సంవత్సరాల కుమార్తెతో పాటు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గ్రామస్తుల కథనం మేరకు..ఐదు సంవత్సరాల క్రితం సుబ్రహ్మణ్యం కుమార్తెను రాయలపేట గ్రామానికి చెందిన దిలీప్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి హిమశ్రీ (5), జోశ్విత (2) ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం పత్రపల్లి గ్రామంలో గంగజాతర నిర్వహిస్తుండడంతో తండ్రి పిలుపు మేరకు కుమార్తె తన పిల్లలతో కలిసి శనివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో గ్రామానికి చేరుకుంది. ఆదివారం ఉదయం పిల్లలతో కలిసి రాణి తమ వ్యవసాయ పొలం వద్దకు వెళుతుండగా గ్రామస్తులు చూసి తండ్రికి తెలిపారు. వెంటనే వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే చిన్నారులతో కలిసి రాణి బావిలో దూకి మృతి చెంది నీటిపై తేలియాడుతూ కనిపించింది. విషయం తెలియడంతో గ్రామస్తులు వ్యవసాయ బావి వద్దకు చేరుకొని తల్లీబిడ్డలను వెలుపలికి తీశారు. అప్పటికే ముగ్గురూ మృతి చెంది ఉండడం గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలం వద్దకు వెళ్లి

పత్రపల్లెలో విషాదం

బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ తల్లీ బిడ్డలు

వివరాలు సేకరించారు. తండ్రి సుబ్రహ్మ ణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ కుమార్తె, మనవ రాలు ఇద్దరూ వ్యవసాయ పొలం వద్ద గంగ జాతర సందర్భంగా పూజలు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు పిల్లలు ఇద్దరూ బావిలో పడిపోగా వారిని రక్షించే ప్రయత్నంలో తల్లి రాణి బావిలో దూకి ఈత రాక ముగ్గురు మృతి చెందినట్లు ఫిర్యాదు చేశారని పోలీసు లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు వైద్యశాలకు తరలించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు.

క్రిమి కీటకాలకు నిలయం డ్రైనేజీలు

భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలో పురవీధుల పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైన్డేజీలు మరమ్మతులకు నోచుకోక గ్రామంలో ప్రజలను అనారోగ్యం పాలు చేసే క్రిమి కీటకాలకు నిలయంగా డ్రైనేజీలు మారాయి. దీనిపై గ్రామ ప్రజలు స్థానిక నాయకులను, సచివాలయ సిబ్బందిని ప్రశ్నించగా పంచాయతీ పరిధిలో నిధులు లేవని త్వరలోనే మరమ్మతులు చేస్తామని కుంటి సాకులు చెప్పుతూ ప్రజలను మభ్య పెడుతున్నారు. కానీ డ్రైనేజీలు మరమ్మతులు చేయకుండా వదిలేస్తే గ్రామంలోని ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.

ఎస్ఐ ఎం అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - తవణంపల్లి: తవణంపల్లి మండలానికి ఎస్‌పి మణికంఠ చందోల్ ఆదేశాలు మేరకు తవణంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఉదయం 10.10 గంటలకు ఎం అనిల్ కుమార్, ఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా విధులు నిర్వహిస్తానని, దళారులను ప్రజలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎస్ఐ గతంలో ముందు చిత్తూరు జిల్లాలో చిత్తూరు వన్ టౌన్, ఎన్ ఆర్ పేట, పెనుమూరు పోలీస్ స్టేషన్ లలో, ఎస్‌బి చిత్తూరులో విధులు నిర్వహించారు. చిత్తూరు జిల్లా గురించి అవగాహన కలిగి ఉండడంతో శాంతి భద్రతల దృష్ట్యా నిఘా పెంచుతామని ఆయన తెలిపారు.

క్రైం న్యూస్

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: రోడ్డుపై ఆవులను తప్పించబోయి ఓ వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొంది. ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మౌనిక, జీడీ నెల్లూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మండలంలోని ఒడ్డుపల్లి వద్ద శనివారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన తులసిరెడ్డి(34) పొలం వద్ద నుంచి ఆవులు ఇంటికి తోలుకొస్తుండగా అటుగా వస్తున్న ట్రాక్టర్ ఆవును తప్పించబోయి తులసిరెడ్డిని ఢీకొంది. ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఆంజనేయులురెడ్డి తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని బద్రాచలం సమీపంలోని కౌండిన్య నదిలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసుల కథనం మేరకు.. చౌడేపల్లి మండలం కోటూరు గ్రామానికి చెందిన ఎస్.ఇమ్రాన్ (29)కి భద్రాచలం గ్రామానికి చెందిన షబానతో గతంలో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు. ఇమ్రాన్ కూలీవనులు చేసుకుని కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసై ఇమ్రాన్ కుటుంబంలో కలహాలతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకునేవి. జీవితంపై విరక్తి చెందిన ఇమ్రాన్ శనివారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లి రాత్రి ఇంటికి వెళ్లక పోగా కుటుంబీకులు చుట్టు పక్కల గాలించినా ఫలితం లేకపోయింది. అయితే ఆదివారం ఉదయం కౌండిన్య నదీప్రాంతంలో ఇమ్రాన్ ఉరివేసుకుని మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PUTTUR.
A.S. No: 34/2023,
O.S. No. 184/2016 (Prl. Junior Civil Judge Court, Puttur)

BETWEEN:-
Gajulapalli Ananda Reddy
...APPELLANT/PLAINTIFF
AND:
S. Krishna Reddy and others
...RESPONDENTS/DEFENDANTS

NOTICES TO DEFENDANTS NO. 3 AND 5:-
R3. G. Kumar, S/o G. Jagannadha Reddy, Hindu, aged about 15 years, Cultivation. R5. G. Chittemma, W/o G. Sreenivasulu Reddy, Hindu, aged about 65 years, Cultivation. Both are residing at Bommaipalle Village, Devalampet Post, Vedurukuppam Mandal, Chittoor Dist.

Please take notice that, the above appeal was filed by the appellant as against you and some others in the above court and the same is posted on: 08.07.2024. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date: 08.07.2024

G. Raja Reddy, B.Com, L.L.B.
P. Kumarvel, B.Com, LL.B.
Advocates Puttur.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: PUTTUR
O.S.No.141 OF 2017

Between:
Bavasani Subramanyam and others
... Plaintiffs
And:
Bavaani Ramakrishnaiah(died) and others
...Defendants

To
P. Gnanamma (Defendant No.16) D/o. Radhakrishna, residing at Peruru village and post, Chandragiri Mandal, Tirupati district.

NOTICE TO THE DEFENDANT No.16

Please take Notice that the above suit filed by the plaintiffs against you on the file of the Hon'ble Senior Civil Judge, Puttur. The said case is posted for your notice on 03-07-2024. If you failed to appear in person or through an Advocate on 03-07-2024 at 10.30 A.M before the said Court, thus the matter will be decided as ex-parte.

This is the order of the Hon'ble Court.

SRI K. CHANDRASEKHAR,
ADVOCATE FOR PLAINTIFFS

IN THE COURT OF THE II ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR
O.S.No.178 OF 2015

Between:
Smt.Mariyamma ... Plaintiff
And:
V.S.Ramalingam & others ... Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 3 TO 12

To
1.S.R. Kesavan, son of V.S. Ramalingam, residing at D.No.2-429/A, Pillaiar Koil Street, Kongareddypalli, Chittoor
2.A. Sabitha, wife of A.N. Vijayakumar, residing at D.No.2-432, Kongareddypalli, Chittoor
3.V. Jayalakshmi, wife of Venugopal, residing at D.No.2-429, Kongareddypalli, Chittoor
4.Smt. Mangalakshmi, D/o Govindarajulu.
5.Smt. Hemavathi, w/o Kamalkanna, D/o Govindarajulu,
Nos.4 & 5 are residing at D.No.2-431/2, Kongareddypalli, Chittoor
6.Poongodi, wife of Parthiban, residing at D.No.2-431/2,Kongareddypalli, Chittoor.
7.Shankaran, son of Chengaiah, aged 45 years, Pillaiar Koil Street, Kongareddypalli, Chittoor.
8.Smt. Sugunamma, wife of Periyaswamy, residing at D.No.2-434, Kongareddypalli, Chittoor
9.V.T. Thejeswari, wife of V.S. Thulasiram, residing at D.No.2-434, Kongareddypalli, Chittoor.
10.Smt. R. Devaki, residing at residing at D.No.2-431/3, Kongareddypalli, Chittoor.

Sirs/Madam,

Please take notice that the above suit filed by the plaintiff for declaration of right and title in respect of plaint A-schedule property against you and others and also for grant of permanent injunction restraining the defendants from in any way interfering with the plaintiff's peaceful possession and enjoyment of plaint A-schedule mentioned property. The said suit is posted to 17.07.2024 for your appearance. You may appear either in person or through Advocate at **10.30 A.M. on 17.07.2024** before the above said Court and file your objections if any, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE COURT)

Sd/- **SRI T.K.SUNDARA KUMAR**
Advocate for Plaintiff
Place: Chittoor, Date 28-06-2024

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

తోతాపురికి గిట్టుబాటు ధర కిలో రూ.24 :కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఈ నెల 1 వ తేదీ నుండి జూలై 3 వ తేదీ వరకు తోతాపురి మామిడి గిట్టుబాటు ధర కిలో కి రూ.24 కు తగ్గకుండా ఉంటుందని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా సచివాల యంలోని సమావేశ మందిరంలో తోతాపురి మామిడి ధరల నియం త్రణపై రైతులతో పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా లో తోతాపురి మామిడికి గతంలో రూ. 30 గిట్టుబాటు ధర నిర్ణయించామని, ఈ విషయంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేం దుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం లో భాగంగా రైతులు , పండ్ల గుజ్జు పరిశ్రమ యజమానులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం అందరినీ ఒప్పించి జూలై 1 వ తేదీ నుండి జూలై 3 వ తేదీ వరకు మామిడి గిట్టు బాటు ధర కిలో రూ.24 కు తగ్గకుండా ఉండేలా నిర్ణయించామని దీన్ని అందరూ పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు అమలు చేస్తారన్నారు. జూలై 3 వ తేదీ బుధవారం వరకు ఈ ధర అమలులో ఉంటుందని, బుధవారం సాయంత్రం మరొక సారి రైతులు పండ్ల గుజ్జు పరిశ్రమ యజమానులతో సంయుక్త సమావేశం నిర్వహిస్తామన్నారు. రైతులు వారి పంటను నేరుగా పండ్ల గుజ్జు పరిశ్రమల వద్దకు తీసుకొని వెళ్లాలన్నారు. పంట అంతా ఒకేసారి కోయకుండా విడతల వారీగా పంటను కోయాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో రైతులు, పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు రాఘవా చాట్జీ, మంజునాథ్, బాబి, జైన్ షమీర్, సోము, రైతు నాయకులు నాగేశ్వరరావు, వేణు, శ్రీనివాసరెడ్డి, లవ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి రాజేంద్రనాయుడు, ఉమా చంద్రారెడ్డి, జయ చంద్ర చౌదరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి..

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళి మోహన్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- పూతలపట్టు: అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి శాసన సభలో కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌ను కోరారు. ఆదివారం ఎమ్మెల్యే ఇంటి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో బంగారుపాలెం ప్రాజెక్టు, ఐరాల ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా కార్యదర్శి షకీలా, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి, మమతలు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను సభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దుచేసి ఒకే యాప్‌ను పెట్టాలని, గ్రాడ్యువిటి అమలు చేయాలని, తదితర సమస్యలతో పాటు యాదమరి మండలాన్ని గతంలో లాగా చిత్తూరు ప్రాజెక్ట్ లోనే ఉండేలా చూడాలని కోరారు. బంగారు పాలెం రావడానికి అధిక ఆర్థిక ప్రయాసతో కూడుకున్న పరిస్థితి వుందని, వేతనాలు ఇచ్చేది అంతంత మాత్రం గానే వుందని తమ పరి స్థితిని దృష్టిలో పెట్టుకొని చిత్తూ రు ప్రాజెక్ట్ లో కలపాలని కోరారు. ప్రాజె క్టుల్లో అధికారులు వర్కర్లపై పెడుతున్న వేధింపులపై దృష్టి పెట్టాలని కోరారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే ' మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చార న్నారు. ఈ కార్యక్ర మంలో పూతలపట్టు నియోజక వర్గ మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

సీఐటీయూ శిక్షణా తరగతుల్లో వాడ గంగరాజు

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో ఉన్న కార్మిక సమస్యలపై సమరశీల పోరాటం చేస్తున్న సీఐటీయూని బలోపేతం చేయడానికి రెండో రోజు ఆదివారం నిర్వహించిన క్లాసులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు విశ్లేషిస్తూ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఐక్య పోరాటాల రథసారథిగా సీఐటీయూ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత మెజార్టీ రాకపోయినా ప్రాంతీయ పార్టీల సహకారంతో అధికారంలోకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాల అవలంబించేందుకు యత్నిస్తోందని వాటిని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల మధ్య మతపర ఘర్షణలను రెచ్చగొట్టడం వల్ల ఐక్యత కాకుండా అనైక్యతకు దారితీస్తోందని అలాంటి పార్టీకి మొన్న జరిగిన బుద్ధి చెప్పినా ఎలాంటి మార్పు రాలేదని వీటిపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ, సంఘమిత్ర, ఆటో, బిల్డింగ్, ఆశ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సీఐటీయూ లాంటి కార్మిక సంఘాన్ని బలోపేతం చేసినప్పుడే కార్మిక సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. సమాజంలో దోపిడీ వర్గాలను ఒంటరి చేసి దోపిడీకి గురైన వర్గాలన్నీ ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. కార్మిక వర్గం సైతం కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేంద్రన్ మాట్లాడుతూ జిల్లాలో చేయాల్సిన ఉద్యమ కర్తవ్యాలను వివరించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్త అధ్యక్షత వహించారు. జిల్లా నాయకులు షకీలా, మమత, పెరుమాళ్, లీలావతి, విజయ, ధనకోటి, ఎర్రమ్మ, జ్యోతిరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం ముమ్మరం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం అన్నెమ్మ గారి పల్లి పంచాయతీలో ఆదివారం పంచాయతీ కార్యదర్శి లలిత కుమారి, సర్పంచ్ వనజమ్మ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టారు. అతిసార సోకకుండా పరిసరాల పరిశుభ్రత, మురుగునీటి కాలువలను శుభ్రం చేయడం, గ్రామంలో చెత్తాచెదారం తొలగించడం, పిచ్చి మొక్కలు తొలగించడం కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీని పరిశుభ్రత ఆరోగ్యం పై దృష్టి సారించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. తాగునీటి పైప్లైన్ లీకేజీలను అరికట్టడం ఓవర్ హెడ్ ట్యాంకులను శు భ్రపరచడం చేసినట్టు తెలిపారు.

7,343 మందికి పింఛన్ల పంపిణీకి సిద్ధం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలంలోని 15 పంచాయతీల పరిధిలో నేడు సోమవారం 7,343 మంది పింఛను లబ్ధిదారులకు 4 కోట్ల96 లక్షల 88 వేల 500 రూపాయల నగదును సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పంపిణీ చేయనున్నట్లు ఈవోఆర్డీ లక్ష్మీదేవి తెలిపారు. ప్రజాశక్తితో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం జూలై 1వ తేదీ పెంచిన వెయ్యి రూపాయల పింఛన్ తో పాటు ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు ఒక్కో నెలకు వెయ్యి రూపాయల చొప్పున 3000 రూపాయల కలిపి మొత్తం పంపిణీ చేసే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఇందుకోసం సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పింఛన్ల నగదును బ్యాంకులలో డ్రా చేసి తమ వద్ద ఉంచుకున్నారని సోమవారం ఉదయం 6 గంటల నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు. అన్ని పంచాయతీలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో, ఈవో ఆర్ డి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

పాఠశాల నిర్వహణపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రామకుప్పం: మండల కేంద్ర శివార్లలోని శాంతినికేతన్ స్కూల్ వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహణ చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి పి ఎల్ ఆర్ ప్రాజెక్ట్ లిమిటెడ్ పేరు పైన ఉన్న సుమో వాహనం లో పిల్లల రాకపోకలు సాగిస్తున్నారన్నారు. ఎటువంటి భద్రత లేకుండా 16 సెంట్ల స్థలం లోనే భవనం, మరమ్మతులు చేయని బాత్రూంలు, ప్రహరీ గోడ లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యా బోధనలు అందిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందించిన కూడా స్పందించలేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు శాంతినికేతన్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఎంపీ గో బ్యాక్!

మైనార్టీలకు మోసం చేసిన వైసిపి

ప్రజాశక్తి- పుంగనూరు: రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి రూరల్, అర్బన్ నాయకులు ఆదివారం రాస్తారోకో, ఆందోళన నిర్వహించారు. పుంగనూరు రూరల్, అర్బన్ వైసిపి నాయకుల సమీక్ష సమావేశాన్ని ఎంపీ మిథున్ రెడ్డి వస్తారని అంబేద్కర్ భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీ వస్తున్నారు అన్న విషయం తెలుసుకుని టిడిపి నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందుకు చేరుకున్నారు. ఎంపీ మిథున్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి జెండా, నల్ల జెండాలు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నాయకులను నియోజకవర్గంలో ఎవరిని తిరగనివ్వలేదని అలాంటిది ప్రస్తుతం ఎంపీ, ఎమ్మెల్యేలను కూడా పుంగనూరు నియోజకవర్గంలో తిరగకూడదు' అంటూ.. అలా తిరిగితే ప్రజావ్యతిరేకతను ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. తండ్రి తనయుళ్లిద్దరూ మైనార్టీలకు తీరని ద్రోహం చేశారన్నారు. కేంద్రంలో స్పీకర్ పదవికి జరిగిన ఎన్నికల్లో వైసిపి ఎన్డీఏ కూటమిలో వున్న బిజెపిని బలపరిచిందని కేంద్రంలో మతతత్వపార్టీకి మద్దతు ఇచ్చి ఇక్కడికి వచ్చే లోపు మైనార్టీ ఓట్లు కొల్లగొట్టేందుకు వారిని నమ్మించే మాటలు చెప్పారని ఆరోపించారు. పుంగనూరు నియోజకవర్గంలో ప్రశాంతతకు మారుపేరని మీడియాలో ప్రగల్భాలు పలుకుతున్న మిథున్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి మాటలు వింటుంటే మొగుడిని కొట్టి మొగసాలుకి ఎక్కినట్టు సామెత గుర్తొస్తుందన్నారు. చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డప్ప స్థానిక అంబేద్కర్ భవన్ వద్దకు చేరుకోగా పోలీసులు గమనించి ఇక్కడ పరిస్థితులు బాగా లేవని వాహనంలో తిరిగి వెళ్లాలని సూచించారు. రూరల్ అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర బీసీసెల్ నేత శ్రీకాంత్, సి.వి.రెడ్డి,పోలీసు గిరి, రామకృష్ణంరాజు, గంగాధర, సయ్యద్ మీరు ఈ నియోజక వర్గానికి వచ్చినప్పుడు కాదా? రౌడీయిజాన్ని ప్రోత్సహించిందని, దౌర్జన్యాలు, దాడులు, కబ్జాలు చేస్తున్నది మీరు సుహేల్ బాషా పాల్గొన్నారు.

కౌన్సిలర్లు ఫోన్లు స్విచ్ ఆఫ్.. పట్టణంలో పుకార్లు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన నచ్చిందని, యువ నాయకుడు నారా లోకేష్ యువతను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని వీటిని చూసి ఇటీవల వైసిపికి చెందిన మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, 12మంది కౌన్సిలర్లు టిడిపి ఇన్‌ఛార్జి చల్లాబాబు ఇంటికి వెళ్లి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించుకున్నారు. అయితే ఆదివారం రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరు పర్యటన ఉందని చైర్మన్, కౌన్సిలర్లకు టిడిపి నేతలు కార్యక్రమానికి రావలిని ఫోన్‌చేసి చెప్పినట్లు.. అయితే కార్యక్రమం ప్రారంభ సమయానికి వారి ఫోన్లన్నీ స్విచ్ ఆఫ్ చేసినట్లు పట్టణంలో పుకార్లు అల్లుకున్నాయి.

చంద్రబాబుకి కాశీ ప్రసాదాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని రాష్ట్ర గాండ్ల, తెలికుల సాధికార సమితి సభ్యులు కన్నావరం హరిబాబు ఆదివారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాధుని ప్రసాదాలు, గంగా జలాన్ని అందించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధాశ్రమలో అన్నదానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నగరి ఎమ్మెల్యేగా గాలి భాను ప్రకాష్ అత్యధిక మెజారిటీతో గెలవడంతో ఆదివారం పుత్తూరు పట్టణంలో వృద్ధాశ్రమంలో పేదలకు పుత్తూరు యాదవ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వెంకట్రామయ్య యాదవ్, డిఎన్ వెంకటేష్ యాదవ్, సోమశేఖర్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, లక్ష్మీపతి యాదవ్, మునస్వామి యాదవ్, గోవిందరాజులు యాదవ్, రమణ పాల్గొన్నారు.

ఫల సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని డి.ఎన్.అర్ కమ్యూనిటీ హాల్లో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఫల సరుకులు పంపిణీ చేశారు. ప్రతినెల క్రమం తప్పకుండా 25మంది పేదలకు ఫల సరుకులను అందచేశారు. ఈ కార్యక్రమానికి దాతగా గున్నం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సనత్‌కుమార్ రెడ్డి, ధనుంజయరెడ్డి, డాక్టర్ పేట వెంకటకృష్ణారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రాఘవరెడ్డి, హరినాద్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండలంలోని వెంకట్రామాపురంలో శ్రీ అంకాల పరమేశ్వరి ఉత్సవాలు నాలుగు రోజులుగా గ్రామస్తులు వైభవంగా జరుపుకుంటున్నారు. నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ స్వగ్రామం కావడంతో అమ్మవారి ఉత్సవాల సందర్భంగా గ్రామానికి చేరుకొని తన ఇంటి దగ్గర నుండి అమ్మవారికి ఊరేగింపుగా డప్పుల మధ్య పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఎమ్మెల్యే వెంట చిన్నబాబు, వెంకటపతి, దినేష్, ధనుంజయ్ యాదవ్, సంజీవి, లోకేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మా స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారు: జయరామిరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత 40 సంవత్సరాలుగా తమ స్వాధీన అనుభవంలో ఉన్న 90 అంకణాల స్థలాన్ని దౌర్జన్యంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీనిపై కోర్టు నుండి పోలీసు రక్షణ కల్పించాలని ఉత్తర్వులు ఉన్నా బలవంతంగా తమ స్థలం నుండి రెవిన్యూ అధికారులు 145 నోటీసు ఇచ్చి గెంటివేశారని బాధితుడు జయరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి నగర పరిధిలోని కొర్లగుంట డోర్ నెంబర్ 20-5-746/3 లో గత 40 సంవత్సరాలుగా తిరుపతి మున్సిపాలిటీకి అన్ని రుసుములు చెల్లిస్తూ వస్తున్నామన్నారు. గతంలో టి.రాజేశ్వరి, మునికమలమ్మ అనే వ్యక్తులు కోర్టును ఆశ్రయించి తమ స్థలాన్ని కబ్జా చేయాలని చూసిన కోర్టు ఆధారాలను పరిశీలించి తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. గత ఐదు రోజులుగా రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి ప్రోద్భలంతో గోపికృష్ణారెడ్డి తాముంటున్న నివాసానికి

మాట్లాడుతున్న జయరామిరెడ్డి

రెవెన్యూ అధికారుల ద్వారా నోటీసులు ఇచ్చి రోడ్డుపై కూర్చోబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని కాజేయాలని చూస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని, పదేపదే తమ స్థలాన్ని దౌర్జన్యంగా దక్కించుకోవాలని వారు తీసుకొస్తున్న డాక్యుమెంట్లను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో జయరామిరెడ్డి తల్లి బండి వెంకటసుబ్బమ్మ, భారతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

శ్రీనివాసులు సేవలు చిరస్మరణీయం

- ఎంపీడీఓ పదవి విరమణ సభలో ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు ఎంపీడీఓగా శ్రీనివాసులు సేవలు చిరస్మరణీ యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమా లం కొనియాడారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఎంపీడీఓ శ్రీనివాసులు పదవి విరమణ నేపథ్యంలో శ్రీనివాసులు దంపతులను శాలువా, గజమాలతో ఎమ్మెల్యే ఆదిమూలం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 39ఏళ్ల క్రితం ఇదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించి నేడు ఇక్కడే ఎంపీడీఓగా శ్రీనివాసులు పదవి విరమణ పొందడం ఆయన అదృష్టం అన్నారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్

ఇలంగోవన్ రెడ్డి, జయ చంద్ర నాయుడు, ఎంఈవో హేమమాలిని, యుగంధర్ రాజు, సూపర్డెంట్ రాధ, ఏపీఎం వనిత, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిపాలన ప్రారంభించకనే విమర్శలు విడ్డూరం: ఈశ్వర్ రెడ్డి

మాట్లాడుతున్న ఈశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అఖండ మెజార్టీతో గెలుపొంది ఇంకా పరిపాలన ప్రారంభించకుండానే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివృద్ధి జరగలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనట్టుగా ప్రతిపక్ష పార్టీల బ్యానర్లు ఉండకూడదు అనే దురుద్దేశంతో చంద్రగిరి నియోజకవర్గంలో బ్యానర్లను బ్యాన్ చేయించారన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలకు ఆయన పేరును ఖరీదైన మెటీరియల్ తో ఎలా వేయించుకుంటారని ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హాయంలో 520 జీవో ప్రకారం ఎక్కడ గాని ప్రోటోకాల్ విధానాన్ని పాటించలేదన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడ గాని శిలాఫలకాలను తమ పార్టీకి చెందినవారు ధ్వంసం చేయలేదన్నారు. కానీ గ్రామాల్లో వైసీపీ సానుభూతిపరులను రెచ్చగొట్టి హింసను ప్రేరేపితం చేయడానికి కుట్ర పన్నుతున్నారని, గతంలో అధికారులను తన సొంతానికి వాడుకుని ఈరోజు అదే అధికారులపై న్యాయపోరాటం చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తుడా నిధులను ఇష్టానుసారంగా దుర్వినియోగం చేశారని, రూ.3 వేలు రూపాయలు విలువచేసే బెంచీలను రూ.10 వేల రూపాయలుగా లెక్కలు చూపి అక్రమంగా దోచుకున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో పులివర్తి నాని గెలుపొందడానికి చెవిరెడ్డిపై అసహనంతో ఉన్న వైసీపీ క్యాడర్ పులివర్తి నాని గెలుపు కోసం పని చేసిందన్నారు. పోలింగ్ అనంతరం శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వద్ద పులివర్తి నానిపై జరిగిన దాడిలో పాల్గొన్నవారికి తిరుపతి విక్టరీ బార్లు మద్యం బిల్లు కట్టింది చెవిరెడ్డి తమ్ముడు కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ.5వేల కోట్ల రూపాయలు సంపాదించాడని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ సహాయంతో చిరునామాలను ప్రజలు కనుక్కుంటున్నారని, చంద్రగిరి నియోజకవర్గంలో మూడు కోట్ల 70 లక్షల రూపాయలతో వైయస్సార్ మార్గ్ అని బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల గూగుల్ కి కూడా చిరునామాలు చూపడానికి అంతు పట్టడం లేనివిధంగా చేసేసారన్నారు. నిజమైన అభివృద్ధి ఏంటో ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి ప్రజలకు చూపబోతున్నారని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి తిరుపతి రూరల్ మండల కార్యదర్శి గోపీనాథ్, టిడిపి నాయకులు బడి సుధాయాదవ్, కొల్లూరి ఈశ్వరయ్య, కురకాల్వ సుధాకర్, దొడ్ల కరుణాకర్ రెడ్డి, కత్తి సుధాకర్, జనసేన నాయకులు నీలాద్రి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:

ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుత్తూరు రూరల్ మండలం గోపాలకృష్ణపురం ఎంపీపీ స్కూల్‌లో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ ప్రభాకర్ రాజు, ఎంఈవో తిరుమల రాజు, ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్, సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో తిరుపతి చెందిన నారాయణాద్రి హాస్పిటల్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్, ఆపిల్ డెంటల్ కేర్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ తిరుపతి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచిత షుగరు, బిపి, ఈసిజి కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేసి తగిన మందులు ఉచితంగా అందజేశారు. వాసన్ ఐ కేర్ డాక్టర్ బాలకృష్ణ, నారాయణాద్రి హాస్పిటల్, డాక్టర్ చైతన్య, ఆపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్ డాక్టర్ ప్రియాంక, ప్రముఖ ఫార్మసిస్ట్ బెంగళూరు నుంచి విచ్చేసిన సుధాకర్ వర్మ, వెంకటేష్, నవీన్, చంద్ర, కృష్ణ, మొదలగు హాస్పిటల్ సిబ్బంది, ఆర్ రమేష్ రాజు పాల్గొన్నారు.

ప్రజా సేవ తృప్తినిచ్చింది

-మయూరి శ్యామ్ యాదవ్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: 2023-24 సంవత్సరానికి గాను కోస్టల్ జోన్ లో ఉన్న గూడూరు వెస్ట్ రోటరీ క్లబ్ లకు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ద్వారా పేద ప్రజలకు సేవా చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.. అదేవిధంగా 2024-25 సంవత్సరానికి ఎన్నిక కాబడిన కోస్టల్ పరిధిలోని ఐదు క్లబ్ ల నూతన అధ్యక్ష కార్యదర్శులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్ పంపిణీకి సర్వం సిద్ధం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ జూలై 1వ తేదీ ఉదయం 6 గంటలకు పింఛన్ పంపిణీ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జూలై 1వ తేదీన సచివాలయం సిబ్బంది ద్వారా పెన్షన్లను ఇంటివద్దె పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించడం జరిగింది. కావున పెంచిన పింఛన్ అన్ని పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి నిర్వహించాలని ఆయన ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులకు పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు కూడా పింఛన్ దారుల ఇంటికి నేరుగా వెళ్లి పింఛన్ అందజేస్తున్నారని పేర్కొన్నారు.

మూలస్థానమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం నాగయ్యగారిపల్లె గ్రామస్తులు సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి గ్రామ పొంగళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు. చంద్రగిరి గ్రామదేవతగా భక్తుల కొంగుబంగారమై వెలుగొందుతున్న ఎల్లమ్మ తల్లి ఆలయంలో జరుగుతున్న గ్రామ పొంగళ్ళకు ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులతో కలసి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ పొంగళ్లలో భాగస్వాములైనారు.

భారత్ క్రికెట్ జట్టుకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నాయుడుపేట:

అద్భుతమైన ఆటను కనబరచి టి20లో విజయం సాధించి ప్రపంచ కప్పును కైవసం చేసుకున్న టీమ్ ఇండియా క్రికెట్ ఆటగాళ్లకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. శనివారం టి20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో తమదైన రీతిలో అద్భుతమైన ఆటను ఆడి ప్రపంచం మొత్తం మరోసారి భారతదేశంలో వైపు చూసేలా ఒక ఆంధ్రుడి సారథ్యంలో ఇండియన్ క్రికెట్ టీం రెండవసారి టి20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకున్న సందర్భంగా ఆదివారం ఉదయం నెలవల సుబ్రహ్మణ్యం ఇంటి వద్దనున్న టిడిపి కార్యాలయంలో ఆట తీరును ప్రశంసించారు.

నేడు ఇంటివద్దే పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లను జిల్లాలో పండుగ వాతావరణంలో పంపిణీ చేయనున్నారు. జిల్లాలో జులై ఒకటో తేదీ (నేటి) నుండి ఎన్‌టిఆర్ భరోసా పేరుతో 2,71,696 సామాజిక పింఛను దారులకు రూ. 181 కోట్లు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ల మొత్తాన్ని వర్గాల వారీగా పెంచి నేడు లబ్ధిదారుల ఇంటి వద్దే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సామాజిక భద్రత పెన్షన్ల పెంపు హామీ అమలులో మొదటి కేటగిరి లోని వద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ తదితర వర్గాల వారికి పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇందులో 11 కేటగిరీలకు చెందిన వారి పింఛను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జులై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి పెంచిన పింఛను సొమ్ము నెలకు రూ.వెయ్యి చొప్పున మూడు మాసాల అరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7వేలను పంపిణీ చేయనున్నారు. రెండవ కేటగిరిలోని పాక్షిక ప్రత్యేక ప్రతిభావంతులు(వికలాంగులు)కు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరిలోని పూర్తి స్థాయి ప్రత్యేక ప్రతిభావంతులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు, నాలుగవ కేటగిరిలోని కిడ్నీ, తలసేమియా వంటి దీరకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచిన పింఛను సొమ్ము అందించనున్నారు.

జిల్లాలో వివిధ కేటగిరిల పింఛను వివరాలు ..

వృద్ధాప్య పింఛను కింద 1,45,035 మందికి రూ.101.52 కోట్లు, నేతన్న పింఛను కింద 2,572 మందికి రూ.1.80 కోట్లు, వితంతు పెన్షన్ కింద 59,993 మందికి రూ.42 కోట్లు, వికలాంగుల పెన్షన్ కింద 35,803 మందికి రూ.21.48 కోట్లు, అభయహస్తం కింద 11,311 మందికి రూ.56.56 లక్షల మేర పింఛన్లు అందించ˘నున్నారు. కల్లు గీత కార్మికులు 561 మందికి రూ.39 లక్షలు, హిజ్రాలు 32 మందికి రూ.2.24 లక్షలు, ఒంటరి మహిళల పెన్షన్ కింద 5,761 మందికి రూ.4.03 కోట్లు, మత్స్యకారులు 249 మందికి రూ.17.43 లక్షలు, డప్పు కళాకారులు 6,290 మందికి రూ.4.40 కోట్లు, చర్మకారులు 796 మందికి రూ.55.72 లక్షలు, కళాకారుల పెన్షన్ కింద 70 మందికి రూ.4.90 లక్షల రూపాయల పింఛన్లు అందించనున్నారు. సైనిక్ వెల్ఫేర్ పెన్షన్ కింద 61 మందికి రూ.3.05 లక్షలు, డిఎంహెచ్ఓ కింద 2,740 మందికి రూ.3.57 కోట్లు, సికెడియు ప్రైవేట్ కింద 254 మందికి రూ.25.40 లక్షలు, సికెడి యు ప్రభుత్వం కింద 168 మందికి రూ.16.80 లక్షలు అందించనున్నారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పింఛనుదారుల ఇంటి వద్దే పింఛను సొమ్మును పంపిణీ చేసేలా జిల్లా అధికార యంత్రాగం ఏర్పాట్లు పూర్తి చేసింది. అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగులను వినియోగించు కోనున్నారు. ఒక్కొక్క ఉద్యోగి ద్వారా 50 గృహాల చొప్పున పింఛన్లు పంపిణీ చేసేలా నియమించారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం లోపు దాదాపు ఫించన్ పంపిణీ పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం పంపిణీ సాధ్యం కాని పింఛనుదార్లకు మంగళవారం పంపిణీ చేయనున్నారు.

హేమారెడ్డి సేవలు ఉపాధ్యాయులకు ఆదర్శం: డీఈవో

ప్రజాశక్తి - కార్వేటినగరం: హేమారెడ్డి సేవలు ఉపాధ్యాయులకు ఆదర్శమని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్ అన్నారు. కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ హేమారెడ్డి గతంలోనూ కత్తెరపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ, మండల విద్యాశాఖ అధికారిగా విద్యాభివృద్ధికి ఎన లేని కృషి చేశారన్నారు. జిల్లా స్థాయిలో డీసీఈబీ కార్యదర్శిగా పనిచేస్తూ జిల్లా స్థాయిలో కూడా విద్యాభివృద్ధికి కృషి చేసిన ఘనత హేమారెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం సత్యవేడు వైసిపి కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ హేమారెడ్డి విధి నిర్వహణలో ఉపాధ్యాయులకు ఆదర్శమని కొనియాడారు. విద్యాభివృద్ధికి నిరంతర కృషి చేసిన వ్యక్తి ఆయన అన్నారు. పలు మండలాల నుంచి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి వచ్చిన పలువురు ఎంఈవోలు మాట్లాడుతూ హేమారెడ్డి క్రమశిక్షణకు మారు పేరని, విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన వ్యక్తి అని తెలిపారు. ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు మాట్లాడుతూ హేమారెడ్డి సేవలను కొనియడారు. ఈ క్రమంలో భాగంగా హేమారెడ్డి, సుజల దంపతులను ఉపాధ్యాయ బృందం కాలువలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్‌రాజు, విశ్రాంత తుడా ప్లానింగ్ అధికారి కృష్ణారెడ్డి, వైసిపి వైస్ ఎంపీపీ కార్తీక్, ఎంఈవోలు విజయకుమార్, బాబయ్య, రవి, ఓం నమశ్శివాయ, విశ్రాంతి ఎంఈవో రవిశంకర్, ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు గాజుల నాగేశ్వరరావు. కత్తెరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన హెచ్‌ఎంను సన్మానిస్తున్న విద్యాధికారులు

పెద్దిరెడ్డి కుటుంబాన్ని జిల్లా బహిష్కరణ చేయాలి

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉందని పెద్దిరెడ్డి కుటుంబాన్ని జిల్లా బహిష్కరణ చేయాలని టిడిపి నాయకులు సప్తగిరి ప్రసాద్ అన్నారు. మిథున్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని, ప్రజలు తమకు 40 శాతం ఓట్లు వేశారని, రాజ్యాంగ హక్కు గురించి, రాజ్యాంగ హక్కు ప్రకారం తాను తన నియోజకవర్గంలో పర్యటిస్తానని అనడం విడ్డూరంగా ఉందని, తమ నియోజకవర్గానికి రావద్దని ప్రజలు హెచ్చరిస్తున్నా బలవంతంగా ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయటానికి పుంగనూరు వెళ్లడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. శాంతి భద్రతల గురించి మిథున్ రెడ్డి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు అనిపిస్తోందన్నారు. గత ఐదు సంవత్స రాలుగా పుంగనూరు నియోజకవర్గంలో అరాచకం సృష్టించిన పెద్దిరెడ్డి కుటుంబం ప్రజలకి కనీస స్వేచ్ఛ లేకుండా చేసి దాదాపు 2 వేల మంది పై 307 కేసులు పెట్టి తమ అధికార దుర్వినియోగాన్ని చూపిన కుటుంబం పెద్దిరెడ్డి కుటుం బాన్ని బహిష్కరించాలని కోరా రు. ఈ సమావేశంలో టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ , టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, మైనారిటీ సెల్ నాయకుడు జాఫర్ ,టిడిపి పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, టిడిపి నాయకుడు కృష్ణమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

అరాచకాల నుండి విముక్తి

- విజయోత్సవ సభలో పొన్న యుగంధర్

ప్రజాశక్తి - కార్వేటినగరం : గత వైసిపి అరాచక ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రజలు విముక్తి పొందామని జీడి నెల్లూరు జనసేన ఇన్‌ఛార్జి పొన్న యుగంధర్ అన్నారు. కార్వేటినగరంలో ఆదివారం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు పొన్న యుగంధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని వాటికి ఎన్నికల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. జూలై 1న వృద్ధాప్య పింఛనును ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కుటమి సభ్యులకు పిలుపు నిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ జనార్ధన్ రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గుంతలమయంగా ఉన్న రోడ్లు యుగంధర్ ఎంతో పోరాటం చేశారని దాంతో అక్కడక్కడ గుంతలను పూడ్చారని పేర్కొన్నారు. అనంతరం బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లో పొన్న యుగంధర్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వైసిపి ప్రభుత్వంలో కేసులు కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. బిజెపి నాయకుడు యువరాజు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కోట మీ తరపున సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా పొన్న యుగంధర్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, వాసుదేవ రెడ్డి, ముని చంద్రారెడ్డి, ఇందిరమ్మ, మురళీ కృష్ణారెడ్డి, పయణి రెడ్డి, జనసేన అధ్యక్షులు శోభన్ బాబు, చిరంజీవి, పురుషోత్తం, లతీష్, రాఘవ, సురేష్ రెడ్డి, రమేష్, తులసీరామ్, అమ్ములు, దాము, టిడిపి నాయకులు పవన్ కుమార్, ఎం మోహన్, ధనంజయరాజు, ప్రసాద్, ప్రకాష్, తిరుమల, దయానిధి, చంద్ర మౌళి రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన జిడి నెల్లూరు ఇన్‌ఛార్జి పొన్న యుగంధర్

చాట్‌బాట్ ద్వారా సెల్‌ఫోన్లు రికవరి

● ఆరు దశల్లో 1700 సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చాట్‌బాట్ ద్వారా వివిధ కారణాలతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్న బాధితులకు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మణికంఠ మాట్లాడుతూ ఆరు దశలో రూ. 3కోట్ల, 60 లక్షల రూపాయల విలువ చేసే 17వందల సెల్‌ఫోన్లను బాధితులు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సెల్‌ఫోను తప్పని సరి కావడంతో ఎక్కువ మంది వినియోగిస్తున్నారని సెల్ ఫోను పోగొట్టు కున్న వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయకుండా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం పోలీస్‌శాఖ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి సెల్‌ఫోను బాధితులకు అండగా నిలుస్తోందన్నారు. చాట్‌బాట్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆర్‌టిసి అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యేల అమరనాథరెడ్డి

పలమనేరు ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలి

ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి తో పాటు అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన డిపో పరిధిలో నడుస్తున్న సర్వీస్ వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఏఏ సర్వీస్ లు రద్దు చేశారు? ఎన్ని సర్వీసులు అవసరముందని ఆరా తీశారు. ఎక్స్ప్రెస్ సర్వీస్ లను పెంచాలని ఇక్కడి నుంచి తరలించిన సర్వీస్ లను తిరిగి తెప్పించుకొనేలా వెంటనే అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లాకే తలమానికంగా నిలిచిన పలమనేరు డిపో నిర్వీర్యం కావడం పై ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మంచి ఆదాయం ఉన్న ఇక్కడి డిపో నుంచి అధికంగా సర్వీసులు ఇతర నియోజకవర్గలకు తరలించడానికి గల కారణాలను తెలుసుకున్నారు. కుప్పం నుంచి పలమనేరుకు వచ్చిన సర్వీసులు అక్కడికే రిటర్న్ అయ్యాయని అయితే పుంగనూరుకు తరలించిన ఇక్కడి సర్వీసులు తిరిగి రాలేదని అధికారులు ఆయనకు వివరించారు. మరోవైపు ఆటోల కారణంగా ఆదాయానికి గండి పడ్డం కూడా పలు సర్వీసులు నిలిపివేయడానికి కారణం అని పేర్కొన్నారు. ఏదేమైనా పలమనేరు ఆర్టీసీ డిపోకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అయితే అధికారుల పరంగా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు.

వైభవంగా వకుళా మాత ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-రామచంద్రపురం(తిరుపతి రూరల్): తిరుపతి సమీపంలోని పాత కాల్వ వద్ద పేరూరు బండపై ఉన్న శ్రీ వకుళా మాత ఆలయంలో ఆదివారం వార్షికోత్సవ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, తోమాల, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్ట, కలశారాధన, మహాశాంతి హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు అష్టోత్తర కలశాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, విజిఓ శ్రీ బాలిరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివకుమార్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డయేరియా వ్యాధిపై హెల్ప్ లైన్ ఏర్పాటు : కమిషనర్ అదితిసింగ్

ప్రజాశక్తి తిరుపతిటౌన్

త్రాగునీటి కాలుష్యం వలన కలిగే డయేరియా వ్యాధిపై ప్రజల నుండి వచ్చే పిర్యాధుల కొరకు, అదేవిధంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల పిర్యాధు, సహాయం కొరకు హెల్ప్ లైన్ నంబర్ 0877-2256766 ను ప్రారంభించినట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఎఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగర ప్రజలు డయేరియా సంబంధిత పిర్యాధులను, ఎక్కడైన నీరు కలుషితం అయినట్లు తెలిసినా, త్రాగునీటిలో డ్రైనేజి కలుస్తున్నట్లు తెలిసినా 24 గంటల పాటు పని చేసే హెల్ప్ లైన్ కు ఫోన్ ద్వారా పిర్యాధులను తెలుప వచ్చునని, ఇందుకోసం మూడు షిఫ్టుల చొప్పున తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. జూలై 10వ తేది వరకు పిర్యాధులను తెలుప వచ్చని కమిషనర్ అదితిసింగ్ ఐఎఎస్ తెలిపారు.

మైనార్టీ జెఎసి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కలికిరి: మైనార్టీ జెఎసి సేవలు అభినందనీయమని చిత్తూరు కుర్రాడు, సినీ నటుడు తేజ అన్నారు. ఆదివారం మైనారిటీ జెఎసి అధ్యక్షులు హనీఫ్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ కరోనా సమయంలో కులమతాలకు అతీతంగా మృతి చెందిన మృతదేహాలను ఖననం పాటు పేదలు, అనాధలు, అభాగ్యులకు ఆహారాన్ని అందించి అండగా నిలిచారని అన్నారు. పేదల వివాహాలకు, వైద్యం కోసం ఆర్థిక సాయం చేసి జెఎసి సభ్యులు ఔదార్యాన్ని చాటుకున్నారని అన్నారు. కలికిరి ధరణి హోటల్లో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, ఆ సంఘం సభ్యులు తేజను ఘనంగా సన్మానించారు. మైనార్టీ జెఎసి అధ్యక్షుడు హనీఫ్ హనీఫ్ వారి సభ్యులు తేజను శాలువ తో కప్పి ఘనంగా సన్మానించారు.

అన్నదానం, బియ్యం వితరణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్: లింగాల సమీపంలోని దీనబంధు ఆశ్రమంలో ఉన్న బుద్ధి మాంద్యులకు కొంగనపల్లి కుటుంబ సభ్యులు ఆదివారం అన్నదానం చేశారు. పులివెందులలోని అంకాలమ్మ పేటకు చెందిన కొంగన్నపల్లి వెంకట నారాయణ, కొంగనపల్లి లక్ష్మి నారాయణమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు కొంగనపల్లి శ్రీనివాసులు, కృష్ణవేణి అన్నదానం చేశారు. అలాగే ఆశ్రమ నిర్వాహకులకు 50కేజీలు బియ్యం అందించారు. కార్యక్రమంలో మనవుడు కొంగణపల్లి వెంకటసాయి కిషోర్, మనవరాళ్ళ కె.విద్య, కె.దివ్య, ముని మనవడు కె.వెంకట్ లోహిత్ సాయి పాల్గొన్నారు.

గూడూరు.. క్రీడలకు పుట్టినిల్లు

- ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణం క్రీడలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతోందని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ అన్నారు. స్వర్గీయ అల్లూరు ఆదిశేషారెడ్డి 107వ జయంతి సందర్భంగా గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ప్రారంభించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ అల్లూరు ఆదిశేషారెడ్డి సహకారంతో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు . ఈ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి గూడూరు ప్రతిష్టలను పెంపొందించారని పేర్కొన్నారు . స్థానికుడైన తనకు గూడూరు అభివృద్ధి ముఖ్యమని ఈ క్రమంలో స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ జనార్దన్ రెడ్డి, ఎల్లసిరి గోపాల్ రెడ్డి జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే నాని

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండల పర్యటనకు ఆయన విచ్చేశారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా చిన్నగొట్టిగల్లు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలోను తరువాత లెక్కల వాండ్లపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఐదవ వార్షిక ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో ఆలయ పూజారులు పులివర్తి నానిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను పులివర్తి నానికి అందజేశారు. తరువాత పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. అయన మాట్లాడుతూ పరిశుద్ధమైన తాగు నీటిని అందించటమే ప్రభుత్వ లక్ష్యమని, సూపర్ సిక్స్ పథకాలతో అమలుకు శ్రీకారం చుట్టామన్నారు. చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ కన్వీనర్ బెల్లంకొండ మురళి, నాయకులు రమణారెడ్డి, సంద్రా మోహన్ రెడ్డి, కొట్టే శివకుమార్, చంద్రశేఖర్, కండక్టర్ నాగిరెడ్డి, ఓబిలి విశ్వనాదరెడ్డి, వెంకీ పాల్గొన్నారు.

సమస్యలు సరిదిద్దుకోకుంటే చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హెచ్చరిక

ప్రజాశక్తి-దొరవారిసత్రం: భోజన శాల, మరుగుదొడ్లు, వంట గది పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి.. ఇక్కడ ప్రిన్సిపాల్ ఎక్కడ, కళాశాల యజమాన్యం ఏం చేస్తున్నారు. ఇలాంటివి సమస్యలు పరిశీలించరా? అని అక్కడ సిబ్బందిని ప్రశ్నిస్తూ, ఈ సమస్యలు సరిదిద్దకపోతే చర్యలు తప్పవని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ హెచ్చరించారు. ఆమె ఆదివారం దొరవారిసత్రం మండల కేంద్రంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకులాన్ని ఏకొల్లు బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వారికి ఉన్న వసతులకు పొంతన లేకుండా చాలీ చాలని గదులలో నిద్రిస్తున్న విషయాన్ని పరిశీలించారు. అదేవిధంగా పిల్లలు భోజన శాల, మరుగుదొడ్లు ప్రాంతాల్లో శానిటేషన్ పరిస్థితి సరిగా లేదని ఆమె మందలించారు. పిల్లలకు సురక్షిత మంచినీటితో పాటు, అప్పుడే వండిన రుచికర ఆహార పదార్థాలను అందించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ఎవరు అనారోగ్య బారిన పడకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించి, మెనూ ప్రకారం వంటకాలు వడ్డించాలని తెలిపారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ ఎదురైతే ఉపేక్షించక గట్టి చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఇక్కడి సమస్యలు పిల్లల తల్లిదండ్రుల ద్వారా కానీ, ఇతర వ్యక్తుల ద్వారా కానీ తన దృష్టికి రాకుండా అన్ని సర్దుబాటు చేసుకుని, అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కళాశాల యాజమాన్యం దేనని సూచించారు.

రజక సంఘం అధ్యక్షుడిగా తిరుపాల్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఏర్పేడులో రాచేటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పేడు మండల రజక సంఘం అధ్యక్షులుగా దొడ్డవరం తిరుపాల్‌ని రజక సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తిరుపాలు మాట్లాడుతూ రజకులకి ఏ సమస్య వచ్చినా ముందుంటాననీ, రజకుల తరపున ఏ సమస్య వచ్చినా పోరాడుతాననీ చెప్పడం జరిగింది. కార్యక్రమంలో సాధికార సభ్యులు కందాడి మునిరాజు సుబ్రహ్మణ్యం, మస్తాన్, ముని కృష్ణయ్య, ప్రకాష్, సురేష్ బాబు, మహేష్, మణికంఠ, అనసూయమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ జలం అందించేందుకు కృషి: సర్పంచ్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏర్పేడు గ్రామపంచాయతీ ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ నల్ల పాలెం శివయ్య స్పష్టం చేశారు. ఏర్పేడు పంచాయతీలో ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంకు, పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న మరో వాటర్ ట్యాంక్‌ను పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. ఆశా వర్కర్లు లతా, కార్మికులకు తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌వో సాయి ప్రసాద్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విఆర్‌వో సాయిప్రసాద్ ప్రజల కోసం ఎల్లవేళ అందుబాటులో ఉంటూ సేవలు అందించడం అభినందనీయమని పుత్తూరు తహశీల్దార్ శ్రీనివాస గౌడ తెలిపారు. పుత్తూరు మండలంలోని తడుకు గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న వీఆర్‌వో సాయిప్రసాద్ ఉద్యోగ విరమణ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 22సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండి మరెన్నో సేవలను చేసి మంచి పేరు తెచ్చుకున్నారని ఇలాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని కాంక్షించారు. అనంతరం రెవిన్యూ శాఖ తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గురుస్వామి, ఎఎస్ఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేస్తాం: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుకొండ్ల

ప్రజాశక్తి-బాలాయపల్లి: ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందించేందుకు ప్రత్యేకమైన చొరవ తీసుకుంటామని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చిలమనూరు గ్రామంలో విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాయపల్లి మండలంలోని ప్రతి గ్రామాన్ని అంచులు అంచులుగా అభివృద్ధి చేసేందుకు తాము శక్తివంచన లేకుండా పనిచేస్తా మన్నారు. గ్రామాల్లో ఏ ఏ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి పరిష్కార మార్గం చేపట్టేందుకు నాయకులు సైనికులు లాగా పనిచేసేందుకు సిద్ధం కావాలని ఆదేశించారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వెంకటగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగంశెట్టి భాస్కరరావు మండలం పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, పార్టీ నాయకులు ప్రభాకర్ నాయుడు, రాజగోపాల్ నాయుడు, సత్యం నాయుడు, సీసీ నాయుడు, మండలం పార్టీ కార్యదర్శి కూను శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

‘ఆయన జీవితం కార్యకర్తలకు ఓ విజ్ఞాన గని’
‘ఎర్రజెండా నీడన నా అనుభవాలు’
పుస్తకావిష్కరణ సభలో
సిపిఎం నేతలు పి మధు, సిహెచ్ నర్సింగరావు ఉద్ఘాటన

ఉత్తమ కమ్యూనిస్టు ఏవీ వర్మ

ప్రజాశక్తి- తిరుపతి: సమసమాజ స్థాపన కోసం, అహర్నిశలూ శ్రమించిన ఉత్తమ కమ్యూనిస్టు ఏవి వర్మ అని, ఆయన జీవితం కార్యకర్తలకు ఓ విజ్ఞాన గని అంటూ సిపిఎం అఖిల భారత నేత, మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావులు ఉద్ఘాటించారు.

తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షతన ‘ఎర్రజెండా నీడన నా అనుభవాలు’ పుస్తకావిష్కరణ సభను ఆదివారం ఉదయం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా హాజరైన పెనుమల్లి మధు మాట్లాడుతూ... సమసమాజ స్థాపన కోసం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం 70సంవత్సరాలుగా నిక్కచ్చిగా నిలబడటమే కాకుండా, అదే పంథాలో తన కుటుంబాన్ని అంతటిని ఎర్రజెండా బాటలోనే నడిపించిన ఏవీ వర్మ జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఎంత సంపాదించాము. ఎంత దాచుకున్నాము అని కాకుండా.. ఈ సమాజానికి తాను ఏం చేయగలనో, ఆచరించి చూపించిన వ్యక్తి వర్మ అని ప్రశంసించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 18 మండలాలకే పరిమితమైన సిపిఎంను.. తన 60ఏళ్ల వయసులోనూ అలుపెరగకుండా జిల్లా అంతటా తిరిగి 66 మండలాల్లో శాఖలను ఏర్పాటు చేసి, చూపిన ఆదర్శ కమ్యూనిస్టు వర్మ అని పేర్కొన్నారు. వయసుకు పోరాటానికి సంబంధం లేదని నిరూపిస్తూ 70ఏళ్ల వయసులోనూ సిపిఎం, సిఐటియు విశిష్టతలను తనదైన శైలిలో విస్తృతంగా ప్రచారం చేసారన్నారు. అలాంటి వ్యక్తి 83 ఏళ్ళ వయసులో తన అనుభవాలను నేటి తరానికి పుస్తక రూపంలో అందించడం ప్రశంసనీయమని కొనియాడారు.

ఇదే సందర్భంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ, కక్షపూరిత వైఖరులపై మధు ధ్వజమెత్తారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చార్జిషీట్లో కేజ్రీవాల్ పేరు లేనప్పటికీ ఆయనను కక్షపూరితంగా మోడీ ప్రభుత్వం మళ్లీ అరెస్టు చేసిందన్నారు. చార్జిషీట్లో పేరు ఉన్న అరబిందో కంపెనీ శరత్చంద్ర బిజెపికి 50కోట్లు ముట్ట చెప్పడంతో ఆయన్ను అరెస్టు చేయకుండా వదిలివేయడం శోచనీయామని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజీలో భాగస్వాములైన ఒయాసిస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోగా మళ్లీ అక్కడే యూపీఎస్సీ ఎగ్జామ్స్‌ను నిర్వహించడం దుర్మార్గమన్నారు. రెండు కోట్ల మంది విద్యార్థుల జీవితాలతో చలగాటమాడిన ఓయాసిస్ సంస్థపై చర్యలు తీసుకోవాలన్నారు. కక్షపూరితంగా కేరళలో గోవిందన్ మాస్టారుపై కేసునైతే పెట్టగలిగారు కానీ, లేని అవినీతిని నిరూపించగలరా అంటూ బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈడి, సిబిఐ, ఎన్ఐఏ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థల్ని నిర్వీర్యం చేసి, వాటిని పావులుగా వాడుకుంటూ ప్రశ్నించిన విపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మతతత్వదాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ విషయంలో సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి ఓం బిర్లాను స్పీకర్ను చేయడం దారుణమన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ ‘సొంత లాభం కొంత మానుకొని.. పొరుగు వాడికి సాయపడవోయ్’ అన్న గురజాడ అప్పారావు సూక్తులు ఆచరణలో చూపిన ఆదర్శవాది ఏవి వర్మ అని కొనియాడారు. గుంటూరు జిల్లాలో వ్యవసాయ కూలీ రేట్లు పెంచమని ఆందోళన చేపట్టి కార్మిక, కర్షక, మైత్రిని కూడగట్టి ఆదర్శ కమ్యూనిస్టుగా 8దశాబ్దాల పాటు ప్రజాసమయాకితమయ్యారని ప్రశంసించారు. అనంతరం పుస్తకసమీక్ష చేసిన సీనియర్ జర్నలిస్టు రాఘవ మాట్లాడుతూ ఈ పుస్తకం తేలిగ్గా ఉన్నప్పటికీ.. అందులోని భావం మాత్రం భారంగా, బలం గా ఉందన్నారు. మనువాదం.. మనుషుల్ని కులాలు , మతాలు అంటూ ముక్కలు చేస్తున్న నేపథ్యంలోనూ.. తన ముగ్గురు కూతుళ్లలో ఒకరికి మతాంతర, ఇద్దరికీ కులాంతర వివాహాలు చేసి, వారిని ఎర్రజెండా నీడలో నడిపించడం ఏవి వర్మకే సాధ్యమైందన్నారు. సభాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ... గుర్తింపు కోరని కమ్యూనిస్టు ఏవి వర్మని కొనియాడారు. పోస్టల్ ఉద్యోగ కూలి పోరాటాలు నడిపినా, కళాకారుడిగా కదం తొక్కినా, ప్రజాశక్తి ప్రమోటర్గా, ఆఫీసు కార్యదర్శిగా, మండల కేంద్రాల బాధ్యునిగా, నివాస ప్రాంతాల కృషిలో, హరిదాసు అవతారం ఎత్తినా, ఏనాడూ తాను గుర్తింపు కోరలేదని, సమసమాజ స్థాపనకే ఇవి అని నమ్మి ఆచరించిన వ్యక్తి అని కొనియాడారు. తన కుటుంబ సభ్యుడిగానో, పిల్లనిచ్చిన మామగానో... ఈ పుస్తక ఆవిష్కరణకు ఉపక్రమించలేదని... ఆయన అనుభవాలు భావితరాలకు స్ఫూర్తిని ఇస్తాయన్న ఆకాంక్షతోనే ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని, దీనికి ఇంతటి ఆదరణ రావడం సంతోషంగా ఉందన్నారు. టిటిడి పాలకమడలి మాజీ సభ్యులు ఓవి రమణ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో విధ్వంసం సృష్టిస్తోందని, ప్రశ్నించే గొంతుకలే నేరు ఈసమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రశ్నలతో ఈ సమాజాన్ని తట్టి లేపుతున్న ఏవి వర్మ లాంటి నిస్వార్థమైన సేవలు నిరంతరం గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ.. గొప్పలు త్యాగాలు చెప్పడానికి కాదు.. భవిష్యత్ తరాలు వారికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించే వర్మ జీవితా అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎలాంటి నాయకత్వ స్థానాన్ని ఆశించకుండా, ఆ స్థాయిలో పనిచేసే అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన వర్మ గారి సేవలు ప్రశంసనీయని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వంద నాగరాజు మాట్లాడుతూ వర్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న లక్ష్యమే ఈ పుస్తక ఆవిష్కరణకు నూతన ఒరవడి అన్నారు. ‘వింటే భారతం వినాలి తింటే గారెలు తినాలి” అన్న ఆర్యోక్తిని “ఉంటే కమ్యూనిస్టులా ఉండాలి... కంటే ఆడబిడ్డల్నే కనాలి’ అనేలా వర్మ జీవితాన్ని ఉదాహరించ వచ్చని అన్నారు. రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించిన అనేక పోరాటాల్లో ఏవి వర్మ పాత్ర కీలకమైంది అన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే తన కుటుంబం అంతటినీ ఎర్ర జెండాకే అంకితం చేశారన్నారు. స్విమ్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మునస్వామి మాట్లాడుతూ ఈ సభను పుస్తక ఆవిష్కరణ సభ అనడం కంటే ఈ సమాజానికి సంస్కరణ సభ అనడం సబవేమోనని ఉద్ఘాటించారు. ఏవి వర్మ గారి సేవల్ని, ఆయన పుస్తకంలో ఉన్న అంశాలను, ఆదర్శాలను తన సొంత గ్రామంలోని స్కూల్లో పిల్లలకు తెలియజేసే అవకాశం ఇవ్వాలని సభాముఖంగా ప్రకటించారు. ఈపుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం, ప్రముఖ సాహితీవేత్త దామోదరం, నిమ్మగడ్డ నాగేశ్వరరావు, వర్మ సోదరులు పున్నారావు, నాగేశ్వరరావు, సతీమణి అవనిగడ్డ లక్ష్మి, కుమార్తెలు ఏ.కళ్యాణి, ఏ.వనజ, ఏ.పద్మజ, మనుమడు ఏవి చైతన్య, మనవరాళ్లు లహరి, హరిణి, ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ సిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి భక్తులకు దాదాపు 18 గంటల సమయం పడుతుంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్, నారాయణగిరి షెడ్ల వరకు దాదాపు అన్ని కంపార్ట్ మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. శనివారం స్వామివారిని 80,404 మంది భక్తులు దర్శించుకున్నట్లుగా టీటీడీ ప్రకటించింది. వారిలో 35,825 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. హుండీ ఆదాయం ఒక్కరోజే రూ.3.83కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

శ్రీవారిని దర్శించుకున్న ఏపి మంత్రి

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని ఏపీ సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారథి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పొడక వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పారిశ్రామికంగా, రైతాంగ పరంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు., పవన్ కళ్యాణ్, లోకేష్‌బాబు, మంత్రివర్గ సభ్యులు అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు. వెనుకబడ్డ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీ మేరకు ఐదు పథకాలపై సీఎం మొట్టమొదటి సంతకం పెట్టారని, 1వ తేదీ నుంచి పెన్సన్ పంపిణీ జరగనుందని అన్నారు. 65 లక్షల మందికి 4408 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఇంటివద్దనే పెన్సన్ పంపిణీ సాగిస్తామని తెలియజేశారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జులై 1వ తేదీ 7వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని అన్నారు.

శ్రీవారి సేవలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ఏపీ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వద్ద నుంచి విభజ హామీలు వచ్చేలా ఇరు రాష్ట్రాలు పోరాడాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఏపీ ప్రభుత్వాని కోరుతున్నానని అన్నారు. తెలంగాణ సిపార్సులను అముతించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగువారం అంతా ఒక్కటే అనే నినాదంతో వెళ్లాలని తెలియజేశారు.

ఈవోగా ఎస్వీఎస్ఎన్ మూర్తి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ కార్య నిర్వహణాధికారిగా ఎస్వీఎస్ఎన్ మూర్తి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పని చేస్తున్న ఎస్వీ నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి రీజనల్ జాయింట్ కమిషనరుగా పనిచేస్తున్న ఎస్వీఎస్ఎన్ మూర్తికి ముక్కంటి ఆలయ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ దేవదాయశాఖ కమిషనరు సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల మేరకు ఎస్వీఎస్ఎన్ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం నూతన ఈవో ఎస్వీఎస్ ఎన్.మూర్తి, పూర్వపు ఈవో ఎస్వీ నాగేశ్వరరావు కలసి శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. దర్శననానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఏఈవో సతీష్ మాలిక్, టెంపుల్ సూపరింటెండెంట్, సీఎస్వో నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిబాబు యాదవ్, పీఆర్వో నాగభూషణ నాయక్, రవి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో సినీనటి ప్రియా ఆనంద్.,టిడిపి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు., టిడిపి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్., తిరుపతి ఎంపీ గురుమూర్తిలు కుటుంబ సభ్యులతో కలసి వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

టిటిడి ఈఓ ఆగ్రహంతో అధికారుల్లో చలనం

టీటీడీ వెబ్ సైట్లో బోర్డు నిర్ణయాలు

ప్రజాశక్తి- తిరుమల

టీటీడీ ధర్మకర్తల మండలి లేదా స్పెసిఫైడ్ అథారిటీలు 10.5.1993 నుంచి 19.6.2023 వరకు తీసుకున్న నిర్ణయాలను ఇదివరకే టీటీడీ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయడం జరిగింది. ఆ తర్వాత అప్‌లోడ్ చేయలేదు. అయితే భక్తుల సౌకర్యార్థం టీటీడీ తీసుకుంటున్న పలు నిర్ణయాలకు సంబంధించి మరింత పారదర్శకతను పాటించడంలో భాగంగా 7.8.2023 నుండి 11.3.2024 వరకు ధర్మకర్తల మండలి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుతం టీటీడీ వెబ్‌సైట్లో అప్ లోడ్ చేశారు. గత ఎనిమిది నెలలుగా బోర్డ్ నిర్ణయాలు ఎందుకు వెబ్‌సైట్‌లో ఉంచలేదని అధికారుల తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజలపక్షం
వైద్యరంగ
ప్రత్యేక సంచిక
ఎడిటివి ఫీచర్ - తిరుపతి
01.07.2024 సోమవారం

వైద్యులకు ఆదర్శం

బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జూలై 1వ తేదీన జన్మించారు. యాదృశ్ఛికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుండి మనదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాయ్ తన సర్వస్వాన్నీ సమాజ అభ్యున్నతికి వెచ్చించారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల ఆయన నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయితీ అద్వితీయమైనవి. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ముఖ్యం

డాక్టర్ ప్రభావతి దేవి
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. ముఖ్యంగా వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందుతాయి. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. రెండు, మూడు రోజులు జ్వరం ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలి. ముఖ్యంగా ప్రతిఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖ ప్రతి శుక్రవారం ఫ్రైడే పేరట పరిసరాల పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ప్రభావతి దేవి తెలిపారు.

ప్రజాశక్తి: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

డిఎం అండ్ హెచ్‌ఓ: ప్రతికూల వాతావరణం దృశ్యా మనిషికి వ్యాధులు లేని జీవితం సాధ్యపడాలంటే సురక్షితమైన నీరు, తాజా ఆహారంతోనే సాధ్యం. ప్రతికూల వాతావరణ మార్పు దృశ్యా, అధిక వర్షాలకు నీళ్లవిరేచనాలు, కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు, జిగత విరేచనాలు, పోలియో మొదలగు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కావున వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే, నీటిని కాచి వడగట్టి చల్లార్చిన నీటిని, క్లోరినేషన్‌తో శుద్ధి చేసిన నీటిని త్రాగాలి, తాజా ఆహారం భుజించాలని, ఈగలు వాలిన పదార్థాలు తినరాదని, తినే ప్రతిసారి సబ్బుతో చేతులు కడుక్కోవాలి.

ప్రజాశక్తి: సికిల్ సెల్ వ్యాధి అంటే ఏమిటి?

డిఎం అండ్ హెచ్‌ఓ: (మినిస్టర్ జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం ద్వారా 2047 నాటికి పూర్తిగా సికిల్ సెల్ వ్యాధిని నిర్మించాలని లక్ష్యం. సికిల్ సెల్ వ్యాధి అంటే వారసత్వంగా వచ్చే రక్తంలో ఎర్ర రక్తకణాల రుగ్మత. ఇది

తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుంది. అంటువ్యాధి మాత్రం కాదు. సాధారణంగా రక్తంలో ఎర్ర రక్తకణాలు గుండ్రంగా ఉంటాయి, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల్లో ఎర్ర రక్తకణాలు కొంకి (అర్ధ చంద్రకారంగా) ఆకారంలో ఉంటాయి. సికిల్ సెల్ అనీమియా వ్యాధి లక్షణాలు, రక్త కణాల సంఖ్య తగ్గడం (రక్తహీనత), కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు సికిల్ సెల్ నిర్ధారణ దగ్గర్లోని పిహెచ్‌సి నందు ఒక చుక్కరక్త పరీక్షతో వెను వెంటనే నిర్ధారణ జరుగుతుంది.

ఎవరు పరీక్ష చేసుకోవాలి :-
0-40 సంవత్సరాల వయసులో ఉన్న గిరిజనులందరూ పరీక్షించుకోవాలి.

సికిల్ సెల్ అనీమియా చికిత్స:-
రోగనిర్ధారణ అయిన వారికి హైడ్రాక్సీ యూరియా అనే మాత్రలతో పాటు పోలిక్ ఆసిడ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుంది. అత్యవసరమైతే రక్తం ఎక్కించుకోవలసి వస్తుంది. రోగం స్థాయిని బట్టి ఎముక మజ్జ మార్చ మార్చబడుతుంది.

ప్రజాశక్తి: తాగునీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

డిఎం అండ్ హెచ్ఓ: సీజనల్ వ్యాధులైన కలుషిత నీటి ద్వారా వచ్చే డయేరియా అతిసార రాకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వాటర్ టెస్టింగ్ సిహెచ్ఓల ద్వారా ప్రతి వారం చేయించాలి. అలాగే ట్యాంకుల క్లోరినేషన్ జరగాలి. ఇంటింటికి క్లోరిన్ టాబ్లెట్స్ పంపినీ చేసి పాట్ క్లోరినేషన్ చేయించాలి. వర్షాకాలంలో నీటినిల్వ కారణంగా దోమకాటు ద్వారా వచ్చే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా ఎక్కువ అవుతున్న దృశ్య అధికారులు ముందస్తు జాగ్రత్తలతో లార్వాలను నాశనం చేసి, రసాయనాలు స్ప్రే చేయాలి.

ప్రజాశక్తి: రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం లక్ష్యం ఏమిటి?

డిఎం అండ్ హెచ్ఓ: రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కార్యక్రమంలో 0-18 సంవత్సరాల పిల్లలకు, హైస్కూల్, కాలేజీ విద్యార్థులకు వైద్యపరీక్షలను నిర్వహించి పుట్టుకతో వచ్చే లోపాలను, పోషకాహార పెరుగుదల లోపలను, జన్యుపరమైన లోపాలు వైకల్యాలు, వివిధ రకాల అంటూ వ్యాధులను గుర్తించి చికిత్స అందించుట ముఖ్య లక్ష్యం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ.... ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తీర్థం, బేలుపల్లి, బైరెడ్డిపల్లి ప్రైవేట్ ప్రథమ చికిత్స వైద్యులు
బైరెడ్డిపల్లి మండలం, చిత్తూరు జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..
అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

Dr. G. VENKATA PRASAD
M.B.B.S., D.T.C.D., C.S.S
జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టి.బి. నియంత్రణ అధికారి
చిత్తూరు జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వెంకటగిరి పట్టణ ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్ కె.శివక్రిష్ణ
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం
బంగారుపేట, వెంకటగిరి

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైద్య సిబ్బందికి, మిత్రులకు,
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ భాస్కరరావు
G.K.పల్లి. PHC. వెంకటగిరి (మం)
డా॥ రెడ్డిప్రసాద్
G.K.పల్లి. PHC. వెంకటగిరి (మం)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ.... ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అక్షయ మెడికల్ & జనరల్ స్టోర్
దాసార్లపల్లి గ్రామం, బైరెడ్డిపల్లిమండలం

కమ్యూనిటీ పేరామెడిక్స్ & ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్
పలమనేరు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ.... ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
C.P & P.H.P, Association

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ.... ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

బంగారుపాళ్యం
మండల ప్రజలకు,
వైద్య అధికారులకు
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
డా॥ లోహిత్ చెంగ్రాయులు
తుంబకుప్పం ప్రాథమిక వైద్యాధికారి
బంగారుపాళ్యం మండలం

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ వి. రమణారెడ్డి,
ఎం.బి.బి.ఎస్.
అవాంతరాలను లెక్క చేయక
ఆత్మవిశ్వాసమే ధ్యేయంగా
పనిచేస్తూ సమాజ శ్రేయస్సు కోరే
డాక్టర్ల క్షేమాన్ని కాంక్షిస్తూ
"డాక్టర్స్ డే" సందర్భంగా
వైద్యులకు ఇవే మా శుభాకాంక్షలు

ప్రభు క్లినికల్ ల్యాబొరేటరీ
డా॥ వి. రమణారెడ్డి హాస్పిటల్ ప్రక్కన
కొత్తపేట, శ్రీకాళహస్తి, సెల్: 9949933206, 7386761111
ప్రత్తిపాటి మురళీనాయుడు
ప్రొ॥ ప్రభు క్లినికల్ ల్యాబొరేటరీ

చైతన్య హాస్పిటల్
తల్లి & చిన్న పిల్లల హాస్పిటల్, శ్రీకాళహస్తి
అవాంతరాలను లెక్క చేయక ఆత్మవిశ్వాసమే ధ్యేయంగా
పనిచేస్తూ సమాజ శ్రేయస్సు కోరే డాక్టర్ల క్షేమాన్ని కాంక్షిస్తూ
"డాక్టర్స్ డే" సందర్భంగా వైద్యులకు ఇవే మా శుభాకాంక్షలు
డా॥ కె.సి. చైతన్య యాదవ్
M.B.B.S., M.D. (Ped, Texila American University)
D.N.B., (Ped, RICH Nellore) P.G.C.C
డా॥ బి.హారిత
M.B.B.S., DGO.,
Obstetrician gynecologist

అత్యవసర రోగులకు ఆయనో ఆపద్భాందవుడు

తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాత : టిటిడి సూపరింటెండెంట్ చింతల శివకుమార్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అత్యవసర రోగులకు ఆయన ఆపద్భాందవుడు... వందలసార్లు రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడాడు.. తనతో పాటు తోటి ఉద్యోగులను కూడా ఉత్సాహపరిచి, వారిని సైతం రక్తదాతలకు చేశాడు. టిటిడి సంస్థలో శ్రీవారి సేవలో తరిస్తూనే... మరోవక్క సమాజానికి తన వంతు సేవచేస్తున్న వ్యక్తి బ్లడ్ శివగా పేరుగడించిన టిటిడి వైకుంఠం -1 సూపరింటెండెంట్ చింతల శివకుమార్. సేవతృర్పంతో కొంత మంది వస్త్రదానం, అన్నదానం, నగదు దానం, ఇతరాత్ర దానాలు చేస్తారు. అందులో శివకుమార్ రక్తదానాన్ని ఎంచుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల్లో ఎవ్వరికి ఎప్పుడు రక్తం అవసరమైతే అక్కడ బ్లడ్ శివ సమకూర్చే రక్తం ప్రత్యేక్షం అవుతుంది. అది మరొకరి ప్రాణాలను కాపాడుతుంది. తాను విద్యార్ధి దశల ఉన్న సమయంలో ఎన్‌సిసి సభ్యుడిగా తొలిసారి రక్తదానం చేశారు. 1993లో మెటర్నరీ హాస్పిటల్‌లో టిటిడి ఉద్యోగిగా ఉంటూ రక్తదానం చేశారు. 2018 ఫిబ్రవరి 26న టిటిడి సెంట్రల్ హాస్పిటల్‌లో 50వ సారి రక్తదానం చేసి సంతృప్తి చెందారు. ఎప్పుడు ఎవ్వరికి రక్తం అవసరమైతే అప్పుడు అక్కడ ఆయన వాలేవాడు. తన సేవలను మరింత విస్తృతం చేశాడు. తోటి ఉద్యోగులకు రక్తం విలువను తెలియజేసి, రక్తదానం వల్ల ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగుల ప్రాణాల కాపాడొచ్చని తెలిపి, వారిసందర్భి ఉత్సాహపరిచి 1999లో టిటిడి సిబ్బందితో కలిసి శ్రీవారి రక్తదాతల సంఘం స్థాపించారు. అప్పటి నుంచి అత్యవసర పరిస్థితులో రక్తదానం చేస్తూ, ఆ సంఘానికి వ్యవస్థాపక కార్యదర్శిగా ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నారు. తోటి ఉద్యోగులతోనే కాదు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాసులు, ఉత్సాహవంతుల చేత కూడా రక్తదానం చేయించేవారు. అంతటితో ఆగకుండా పలు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి కళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాండెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తిరుమలకు వచ్చే భక్తుల నుంచి కూడా రక్తదానాన్ని చేయించి టిటిడి బ్లడ్ బ్యాంకుకు అందించేవారు. 1999లో కొలకత్తాలో జరిగిన జాతీయ రక్తదాన సదస్సులో మన రాష్ట్రం నుంచి టిటిడి ఉద్యోగిగా ఎంపికైన ఏకైక వ్యక్తి శివకుమార్. ఇలా అనేక అవార్డులు, రివార్డులు పొందారు. రక్తదాన కార్యక్రమాలతో పాటు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు.



ఉద్యమం నుంచి వైద్య రంగంలోకి..

ప్రజాశక్తి- తిరుపతి సిటీ భూర్జువ ప్రభుత్వాల వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమించిన ఆయన వైద్యరంగంలోకి ప్రవేశించి, సమాజానికి నిరంతర సేవలందిస్తున్నారు ప్రముఖ అనస్థీషియా డాక్టరు బత్తల కిషోర్. కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న డాక్టరు కిషోర్ డాక్టర్డేను పురస్కరించుకుని పలు విషయాలను 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు. అవి వారి మాటల్లోనే..

నెల్లూరు జిల్లా బిట్రగుంటలో మాల్యాద్రి, శాంతమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు డాక్టరు బి.కిషోర్. బిట్రగుంటలోని రైల్వే ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నారు. కావలిలో ఇంటర్ పూర్తిచేసి, తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్యకళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు. అప్పటి కాలంలో బిట్రగుంట పరిధిలో ఎంబిబిఎస్ వైద్యుడు లేకపోవడం, సమీపంలో సరైన ఆసుపత్రులు లేకపోవడంతో ఆ చుట్టుపక్కల ప్రజలు ఆరోగ్య సమస్యలతో చాలా ఇబ్బంది పడేవారు. స్వతహాగా కమ్యూనిస్టు భావాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు, ఆయన తండ్రి మాల్యాద్రి ఆయన్ని వైద్యరంగం వైపు ప్రోత్సహించారు. వైద్యరంగంలో విద్యను అభ్యసించి, మంచి వైద్యుడిగా ఉంటూ ప్రజలకు ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తన తండ్రి చెప్పిన మాటలతో ఆయన వైద్యరంగంలోకి ప్రవేశించారు. డాక్టరు హేమలతను 2013లో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె తిరుపతి శ్రీవెంకటేశ్వర రామ నారాయణ రుయా గవర్నమెంట్ హాస్పిటల్ (రుయా)లో పిడియాట్రిక్‌గా సేవలందిస్తున్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఎస్ఎఫ్ఐ సభ్యుడుగా చేశారు. అప్పట్లో ఎస్‌విఎంసి ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్లు నిర్వహించిన సమ్మెలో కీలకంగా వ్యవహరించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక, ప్రజానాట్య మండలిలో పని చేశారు. మరో వైపు వైద్యరంగంలో పిజి కోర్సును పూర్తి చేసి అనస్థీషియాగా పట్టాపొందారు. అప్పటి నుంచి తిరుపతి కేంద్రంగా శ్రీరమాదేవి ఆసుపత్రిలో అనస్థీషియాగా సేవలందించారు. ఇటీవల ప్రపంచాన్ని ఒణికించిన కరోనా సమయంలో వేమన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళం వద్ద నిర్వహించిన ఐసోలేషన్‌లో తమ సేవలందించి, సుమారు 150 నుంచి 200 మందికి ఉపశమనం కల్పించారు. తన కుటుంబం మొత్తం ఆ సమయంలో కోవిడ్ బారిన పడినా, మూడుసార్లు ఆయనికి కోవిడ్ వచ్చినా, మూడోసారి ప్రాణపాయస్థితిలో ఇబ్బంది పడినా కోలుకున్న తర్వాత కూడా కోవిడ్ బాధితులకు సేవలందించారు. ఆయన సేవలను గుర్తించి మధర్ థెరిస్సా అవార్డును అందజేశారు. అటు వైద్యరంగంలో ఉంటూనే మరో పక్క సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అనేక వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఇంకోపక్క కమ్యూనిస్టు ఉద్యమంలోనూ తాను చురుగ్గా పాల్గొనేవాడు. ప్రస్తుతం ఆయన విష్ణుశ్రీ ఆసుపత్రిలో ఐసియు ఇన్‌చార్జిగా సేవలందిస్తున్నారు. ఆయన వద్ద వైద్యసేవలు పొందిన అనేక మంది రోగులు ఆయన సేవలను నిత్యం కొనియాడుతుండడం గమనార్హం.

'దుర్గాప్రసాద్' డెంటల్‌లో

దంత సమస్యలకు అధునాతన వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

దుర్గాప్రసాద్ డెంటల్ హాస్పిటల్‌లో దంత సమస్యలకు అధునాతన వైద్యం అందిస్తున్నట్లు ప్రముఖ దంతవైద్యులు డాక్టరు కెహెచ్.దుర్గాప్రసాద్ బాబు తెలిపారు. స్థానిక తిరుమల బైపాస్‌రోడ్డులోని లీలామహాల్ సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రి ప్రాంగణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ నోరు మంచిదైతే... ఊరు మంచిదవుతుందన్న సామెత చందాన నోరు ఆరోగ్యం ఉంటేనే మానవ శరీరం ఆరోగ్యంగా ఉంటుందనేది అక్షర సత్యం. నోటి వల్ల వచ్చే రోగాలు ఎన్నో వాటన్నిటికి పరిష్కారం చూపుతుంది దుర్గాప్రసాద్ డెంటల్ హాస్పిటల్ అని తెలిపారు. సిరామిక్ పళ్ళు కట్టడంలో ఆసుపత్రికి మంచి పేరు ఉంది. అంతే కాకుండా నోటి ఇన్‌ఫెక్షన్లు, నోటి పుండ్లు, చిగుళ్ళ వ్యాధులు, పంటి సమస్యలు, విరిగిన దవడ ఎముకలు, సిస్ట్, ఎత్తు పళ్ళు, దవడ వాపులు, లాలాజల గ్రంథుల వంటి అనేక సమస్యలకు మెరుగైన శస్త్ర చికిత్సలు అందిస్తూ, అందరి మన్ననలు పొందుతున్నామన్నారు. దుర్గా ప్రసాద్ డెంటల్ ఆసుపత్రిలో మెరుగైన, అత్యాధునికమైన వైద్యం, ఇంప్లాంట్స్ లేజర్ టెక్నాలజీ, రేడియో విజియోగ్రఫీ, ప్రొటాప్పరింగ్, నానో హైబ్రిడ్ కాంపోసైటిస్, అల్ట్రా సోనిక్ స్కాలార్ వ్యవస్థల ద్వారా దంత సమస్యలకు అధునాతన చికిత్సలు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0877 2280060 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ఆరోగ్యానికి వ్యాయామం చాలా అవసరం : డాక్టర్ మాధవి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతి ఒకరు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా వ్యాయామం అవసరమని ప్రముఖ ఫిజియోథెరపీ డాక్టరు కె.మాధవి అన్నారు. 'ప్రజాశక్తి'తో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత హైటెక్ యుగంలో వ్యాయామం పట్ల ప్రజలు శ్రద్ధ చూపడం లేదన్నారు. దీని కారణంగా చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు జబ్బుల భారిన పడుతున్నారన్నారు. సకాలంలో వ్యాయం చేయకపోవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల అనేక రోగాలు చుట్టుముడుతున్నాయని తెలిపారు. శరీర కదలికకు తగినట్లు రోజువారీ చేసే పనుల్లోనే వ్యాయామం చేసేటట్లు చూసుకోవాలన్నారు. తోటపని, ఇంటిపని, బట్టలు ఉతకడం, చిన్న పిల్లలైతే ఆటలు ఆడడం, వంటివాటిపై ప్రత్యేకించి ప్రణాళిక తయారు చేసుకొని ఆచరించాలన్నారు.

వ్యాయామంలో ఏరోబిక్ వ్యాయామాలు, ఫ్లెక్సిబిలిటి, దృఢత్వపు వ్యాయామాలు ముఖ్యమైనవన్నారు. ఈ రెండింటిలోనూ క్యాలరీలు ఖర్చు అవుతుండడంతో వ్యాయామాలు, పనులు, పిటినెస్‌ను పెంపొందించడంతో పాటు త్వరతగతిన అలిసిపోవడాన్ని నివారిస్తుందని పేర్కొన్నారు. వీటిపై ప్రజలు సమయం కేటాయించకపోవడం, చులకనగా భావించడం, అవగాహన లేకపోవడం వల్ల వ్యాయామాల ప్రాధాన్యత తెలియకపోతుందని అన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో శారీరక్రశ్రమకు ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల పిట్‌నెస్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. వ్యాయామంతో శారీరక పిట్‌నెస్ సాధించాలని ఆరోగ్య సూత్రాలను తెలిపారు. శారీరక వ్యాయామంపై ఆరోగ్య సమస్యలపై పరిష్కారం కావాలంటే స్విమ్స్ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ విభాగంలో ఓపి తీసుకుని తమను కలుసుకోవచ్చాన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 0877 2287020 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు. వ్యాయామం ఎందుకంటే..?

నిత్యజీవితంలో ఎన్నో..

ఒడిదుడుకులు మధ్య మనం జీవిస్తుంటాము. ఎదురైన సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కారం కానివాటిని అలాగే వదిలేస్తుంటాము. అలాగే మన ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటాం. పాతకాలపు మనుషులు (ఆదిమానవులు) కూటి కోసం వేటాడేవారు. అందులో వ్యాయామం దాగి ఉందన్న సత్యం వారికి తెలియకపోయినా అప్పట ఇపనులు ఆరోగ్యాన్ని కాపాడేవి. అయితే ఇప్పటి పరిస్థితి కదలకుండానే జీవితం పని ముగిసిపోతుంది. దాంతో పాటు మన ఆరోగ్యమూ క్షీణించిపోతోంది. కేవలం వ్యాయామం చేకపోవడం వలల 13.5 మిలియన్ల ప్రజలు హృదోగులవుతున్నారంటే అతిశయోక్తికాదు. హృదయ రక్త నాళ సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. దాదాపు 1.5 మిలియన్ల ప్రజలు గుండెనొప్పితోను, రెండు లక్షల 50వేల మంది తుంటికీలు సంబంధిత వ్యాధులతో చిద్రమైపోతున్నారు. 60 మిలియన్ల ప్రజలు అధిక బరువుతో రక్తపోటుతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇన్ని సమస్యలకు కారణం ఒక వ్యాయామమనే సత్యాన్ని ప్రతి ఒకరూ గుర్తించాలని డాక్టరు మాధవి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ గంటపాటూ వ్యాయామం చేయడాలని సూచించారు.

మధర్ థెరిసా స్ఫూర్తితో వైద్యసేవ

నిస్వార్ధసేవకు నిదర్శనమైన విశ్వమాత మదర్‌థెరిసాను స్ఫూర్తిగా తీసుకుని, తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు వైద్యసేవను లక్ష్యంగా చేసుకున్నట్లు స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ ఫెలోషిప్‌గ్రహీత, డాక్టరు మాధవి తెలిపారు. రాష్ట్రంలో ఫిజియోథెరపీకి మంచి గుర్తింపు ఉందని, దాన్ని విస్తరింపజేయడంలో తనకు అవకాశం లభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఫిజియోథెరపీలో ఫెలోషిప్ అవార్డు తీసుకున్న తొలి మహిళా తానేనని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో ఫిజియోథెరపిలో ఫెలోషిప్ అవార్డును తీసుకున్నాని తెలిపారు. తన వైద్య సేవలను గుర్తించిన రాజమండ్రిలో సర్వతంత్ర్య వైద్య కళాశాల జిఎస్ఎల్ ట్రస్టు అచీవ్‌మెంట్ అవార్డు అందజేసిందని పేర్కొన్నారు.

'సన్‌ప్రైమ్'లో నాణ్యమైన వైద్యం

